కర్నూలు | నంద్యాల
వార్త
24 ఏప్రిల్ 2026 శుక్రవారం పేజీలు 4

# విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

**- రాష్ట్ర మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్**



**నంద్యాల,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చదువుకునేందుకు అన్ని వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్,.ఎం.డి.ఫరూక్ అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న ప్రభుత్వ బాలికల ఉన్న పాఠశాలలో నూతనంగా నిర్మించి అదనపు తరగతి గదులను మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతు విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాల లకు ధీటుగా అన్ని వసతులతో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది ఆడపిల్లల చదువుకు పెద్ద పీఠ వేస్తూ వారికి సౌకర్యంవంతమైన వాతావరణం కలిపంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డిఈఓ జనార్ధన్‌రెడ్డి, ఎంఈఓలు నిత్యానందరాజు, విజయ కుమారి, శంకర్‌ప్రసాద్,బ్రహ్మంనాయక్, శంకర్ రెడ్డి, హెచ్ఎం చిత్రలేఖ, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# శివ..శివా ఇదేమి చోద్యం..?

**: గడువు ముగిసినా.. దర్జాగా విధుల్లో..!**

**శివ..శివా ఇదేమి చోద్యం స్వామి నీ చెంత నిబందనలు కొందరికేనా స్వామి..? విధుల కాలపరిమితి ముగిసినా దర్జాగా ఆవుట్‌సోర్సింగ్ ఏపిఆర్ఓ కార్యలయంలో హల్‌చల్ చేస్తున్నారని ఉద్యోగుల్లో గుసగుసలు వినబడుచున్నాయి. నవ్విపోదురు కదా అయితే నాకేంటి సుమా అన్న సామేతలా...? నేనే వైసిపి నాయకుల ప్రసన్నంతో విధుల్లో చేరిన ఏపిఆర్ఓ అన్నంతలా ఫేవీకల్ బందం కుర్చిని బిగించుకోని వ్యవహరిస్తున్నాడని చర్చానీయాంశంగా మారింది.**



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్23,ప్రభాతవార్త** గడువు ముగిసి రెండు,మూడు నెలలు గడచిపోతున్న దేవస్థానం హాజరు నమోదు తంబు వేయడం పలువురు ఉద్యోగులకు అశ్చర్యంకు గురిచేస్తుంది.వైసిపి ప్రభుత్వ హాయంలో చక్రం తిప్పి ఉద్యోగం పొందింది కాగా మరో మారు కూడా తెర వేనుక రాజాకీయ ప్రసన్నలతో, పైరవీలతో పైలు కొనసాగించమని సంబందిత ఆధికారిపై ఒత్తిళ్లకు పాల్పడుతున్నట్లు చర్చానీయాంశంగా మారింది.గతంలో క్షేత్రపాలనాధికారులుగా పనిచేసిన వారిలో కొందరు అవుట్ సోర్సింగ్ పద్ధతిన విధుల్లోకి తీసుకోని తిరిగి గడువు ముగిసిన వెంటనే వారిని నిలుపుదల చేసిన సంఘటనలు కూడా ఉన్నాయి,ఆవుట్‌సోర్సింగ్ పద్దతిన ఏపిఆర్ఓగా విధుల్లో తీసుకున్న ఉద్యోగం ప్రభుత్వ ప్రకటన ద్వారా ఏమైన విధుల్లో తీసుకున్నారా...?వైసిపి నాయకుల సిపారస్సులతో ఉద్యోగం కైవసం చేసుకున్న వ్యక్తికి తేరవేనుక చక్రం తిప్పాల్సిన పని ఏముంది...?దేవస్థానంకు ఏపిఆర్ఓలుగా విధులు నిర్వర్తించేందుకు అవసరమైతే స్థానికంగా జర్నలిజం కోర్సు పూర్తి చేసి అనుభవం కలిగిన యువతకు అవకాశం ఇవ్వాలికదా...?అన్న ప్రశ్నలు కూడా క్షే త్రంలో చర్చానీయాంశంగా మారింది.స్థానికులకే అవకాశం కల్పించాలనే డిమాండు కూడా నిరుద్యోగుల్లో తేరపైకి రానున్నది.క్షేత్రపాలనాధికారి,పాలకమండలి నిర్ణయాలు కూడా స్థానికులకు అవకాశం కల్పిస్తేనే బాగుంటుందని పలువు కోరుతున్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా..
# అక్రమ..లేఅవుట్..!

- నాన్ అగ్రికల్చర్ ల్యాండ్ చూపిస్తూ ప్లాట్లు అమ్మకాలు
- కూటమి నాయకులు ఆఫ్ ది రికార్డ్ అనుమతులు
- ఆదోని మున్సిపాలిటీ పరిధిలో కలుబావి
- 206ఏ సర్వే నంబర్ అనుమతులు లేకుండా ప్లాట్లు,






**ఆదోని క్రైమ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** ఆదోని మున్సిపాలిటీ పరిధిలో అక్రమ రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా శ్రీ లక్ష్మీ సాయి రియల్ ఎస్టేట్" పేరుతో కొంతమంది నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలను పక్కనబెట్టి భూములను ప్లాట్లుగా మార్చి విక్రయాలు చేపడుతున్నట్లు సమాచారం. స్థానికుల వివరాల ప్రకారం, 206 ఏ సర్వే నంబర్లలో ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండానే ప్లాట్లు వేయబడ్డాయి కూడా అనుమతి లేకుండా సాదాసీదాగా 20 అడుగుల రోడ్డు వేసి. లేఅవుట్‌కు సంబంధించిన మున్సిపల్ లేదా పట్టణాభివృద్ధి సంస్థల ఆమోదం లేకుండానే రాళ్ల పాతి, భూములను విభజించి విక్రయ ప్రక్రియ సాగిస్తున్నారని చెబుతున్నారు. ఇంకా ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ప్లాట్లు కొనుగోలు చేసిన వారితో నెలకు రూ.5,000 చొప్పున "ఈఎంఐ" పేరుతో వసూళ్లు చేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. సరైన రిజిస్ట్రేషన్ లేకుండా, చట్టబద్ధ పత్రాలు ఇవ్వకుండా డబ్బులు వసూలు చేయడం వల్ల కొనుగోలుదారులు భవిష్యత్తులో నష్టపోయే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తు న్నారు. స్థానిక ప్రజలు మాట్లాడుతూ, ఈ వ్యవహారంపై పలుమార్లు ఆదోని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగానికి ఫిర్యాదు..

• వివరాలు 2లో

## భర్తే కాలయముడై..
# భార్యను.. హతమార్చాడు..!



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 23, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని కొత్త మసీదు దగ్గర చాంద్ వీధిలో గురువారం ఉదయం దారుణం చోటుచేసుకుంది. కట్టుకున్న భర్తే కాలయముడై భార్య బండి పుష్ప (30)ను కత్తితో గొంతుకోసి దారుణంగా హతమార్చాడు. కుటుంబంలో భార్య, భర్తల కలహాలకారణంగానే ఈ హత్యజరిగినట్టు తెలుస్తోంది. హత్యచేసిన వెంటనే నిందితుడు బండి వెంకట చెన్నయ్య ఇంటి నుండి పరార్ అయ్యారు. వీరికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే ఆళ్లగడ్డ డిఎస్పీ శ్రీనివాసరావు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం డిఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ క్లూస్ టీమ్ ద్వారా వివరాలు సేకరిస్తామని, త్వరలోనే నిందితుని పట్టుకొని చట్టానికి అప్పగిస్తామన్నారు. అలాగే ఏవరైనా భార్య భర్తల మధ్య సమస్య ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయవచ్చు న్నారు. కేసు ద్వారా గానీ, ఫ్యామిలీ కౌన్సి లింగ్ ద్వారా కానీ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. తొందరపాటు నిర్ణయాలతో ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడరాదని ఆయన తెలిపారు.



## శ్రీశైల మల్లన్న సేవలో..
## ఎస్సి కమీషన్ చైర్మన్



**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్23,ప్రభాతవార్త :** అష్టాధశ శక్తిపీఠం ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలక్షేత్రంను గురువారంనాడు ఏపి ఎస్సి కమీషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు.ముందుగా ఆలయ రాజగోపురం వద్ద ఈవో ఎం.శ్రీనివాసరావు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు చెసుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనము వల్లించగా అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ ఈఓ శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## జిల్లాలో పెట్రోలు,డీజల్..
## సంవృద్దిగా ఉన్నాయి



**నంద్యాల ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల జిల్లాలో పెట్రోలు డీజల్‌కొకత ఎక్కడ లేదిన అన్ని సంవృద్ధిగా పుస్కలంగా ఉన్నాయని జిల్లా కలెక్టరు రాజకుమారి పత్రికా ప్రకటన జారీ చేశారు.ముఖ్యంగా కొరత ఉందని ప్రచారము జరుగడముతో జనంపెట్రోలు డీజల్ కోసం క్యూకట్టారు. దీనితో కలెక్టరు స్పందించారు ప్రజలు ఎవరు అందోళన పడాల్సిన అవసరము లేదని చెప్పారు.ప్రజలు క్యూ కట్టకుండా సాదారణంగా ఇందనముపొందాలని విజ్ఞప్తి చేశారు. రోజువారిఅవసరాలకు సరిపడు ఇందనము సరఫరా కొనసాగుతోందన్నారు. కాకినాడ, కడప అనంతపురము జిల్లా నుండియస్టాక్ వచ్చి రీఫిల్లింగ్ కొనసాగుతుందనితెలిపారు.

## హత్యకేసును గంటల వ్యవధిలో చేధించిన పోలీసులు

**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 23, ప్రభాతవార్తః** ఆళ్లగడ్డ పట్టణంలోని చాంద్ వీధిలో గురువారం ఉదయం కట్టుకున్న భార్య పుష్పాను హత్యచేసిన కేసును గంటల వ్యవధిలోనే పోలీసులు చేధించి ముద్దాయి చెన్నయ్యను అరెస్టుచేసినట్లు ఏ డిఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం పట్టణ పోలీస్‌స్టేషన్ అవరణలో ఆయన మాట్లాడుతూ హత్యకేసులో ముద్దాయి బండి చెన్నయ్య కోసం గాలింపు చర్యలు చేపట్టి హైవేలోని ఆంజనేయస్వామి గుడి వద్ద అరెస్టుచేసినట్లు తెలిపారు. గంటల వ్యవధిలోనే కేసును చేధించిన పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ అభినందించినట్లు ఆయన తెలిపారు. ఈసమావేశంలో సిఐ నాగరాజరావు, ఎస్ఐ శ్రీనివాసగౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.



# మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చేందుకు సమిష్టి కృషి అవసరం..

**: నషా ముక్త్ భారత్ ద్వారా యువతలో అవగాహన పెంపు ..**
**; మత్తు పదార్థాల నిర్మూలనలో సమాజం భాగస్వామ్యం కావాలి ..**
**: యువత భవిష్యత్తు రక్షణ అందరి బాధ్యత అని కలెక్టర్ పిలుపు**






**కర్నూలు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:** కర్నూలు జిల్లాను మాదకద్రవ్య రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. నషా ముక్త్ భారత్ అవగాహన కార్యక్రమంలో భాగంగా గురువారం పోలీస్ శాఖ ఈగల్ ఆధ్వర్యంలో నగరంలోని రాజ్ విహార్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన వాకథాన్‌లో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత ఆల్కహాల్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని, దీని వల్ల వారి భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థులు కూడా మాదకద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్న సంఘటనలు పెరుగుతున్నాయని పేర్కొన్నారు. పాఠశాలలు, వసతి గృహాల్లో విద్యార్థులకు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మత్తు పదార్థాల దుష్ప్రభావాలను వివరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్‌కు బానిసైన వారికి పునరావాసం కల్పించేందుకు డీఅడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేసి, సైకియాట్రిస్టుల ద్వారా చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహితులు, అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. పిల్లల ప్రవర్తనలో మార్పులు గమనించిన వెంటనే స్పందించి సరైన దిశలో నడిపించాలని కోరారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది మాదకద్రవ్యాలకు బానిసలవుతున్న పరిస్థితి ఆందోళనకరమని, ఈ సమస్యను ఎదుర్కోవడంలో సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. యువతను సరైన దారిలో నడిపించేందుకు ప్రభుత్వం పాఠశాల స్థాయిలో యోగా, ధ్యానం, నైతిక విలువలపై అవగాహన కల్పిస్తున్నదని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా సమాజం మొత్తం కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వ్యక్తిగత ఆరోగ్యానికే కాకుండా కుటుంబం, సమాజంపై కూడా తీవ్రమైన ప్రభావం చూపుతుందని తెలిపారు. అవగాహన ద్వారానే ఈ సమస్యకు సమర్థవంతమైన పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొంటూ "నషా ముక్త్ భారత్" లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి, ఈగల్ ఎస్సై సుజన్ కుమార్‌తో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న హుండి
# ఆదాయం రూ.4.83 కోట్లు

**శ్రీశైలంప్రాజెక్టు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్నక్షేత్రంలో హుండి లెక్కింపులు గురువారంనాడు జరిగాయి.ఈక్రమంలోనే హుండీల లెక్కింపు ద్వారా దేవస్థానానికి రూ.4,83,22,554/-ల నగదు రాబడిగా లబించింది.కాగా ఈ హుండిల రాబడిని భక్తులు గత 33 రోజుల్లో సమర్పించడం జరిగింది.అదే విధంగా ఈ హుండిలో 162 గ్రాముల 200 మిల్లిమిల్లిగ్రాముల బంగారు,4 కేజిల 180గ్రాముల వెండి లబించాయి.అదే విధంగా విధంగా 144-యుఎస్ఏ డాలర్లు,9870-శ్రీలంక రూపి,90-యు.ఎ.ఇ దిర్హామ్స్,120-సౌదీరియాల్స్,20-ఇంగ్లాండు పౌండ్స్, 151-మలేషియా రింగిట్స్,25-ఆస్ట్రేలియా డాలర్లు, 30-యురోలు,01-కువైట్ దినార్,25-కెనాడా డాలర్లు,-30-న్యూజిల్యాండ్ డాలర్లు మొదలైన విదేశీ కరెన్సి కూడా ఈ హుండిల లెక్కింపులో లబించాయి.పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య సీసీ కెమెరాల నిఘాతో ఈ లెక్కింపును చేపట్టడం జరిగింది.ఈ హుండిల లెకి ్కంపులో ఈఓ ఎం.శ్రీనివాసరావు,పలు విబాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు, సిబ్బంది, శివసేవకులు,తదితరులు పాల్గోన్నారు.



# క్రైమ్ కంట్రోల్ చేయాలి



**: జిల్లా క్రైమ్ మీటింగ్లో ఎస్పీ విక్రాంత్**
**: పెండింగ్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి**

**కర్నూలు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** జిల్లాలో నేర నియంత్రణే ప్రధాన లక్ష్యంగా పోలీసులు గట్టిగా పనిచేయాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులకు ఆదేశించారు. అలసత్వం వహించిన పక్షంలో శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో డిఎస్పీలు, సిఐలు, ఎస్సైలతో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు అధికారులు తమ విధుల్లో అప్రమత్తంగా ఉండి సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. డయల్ 112 కాల్స్ పై నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కాల్స్‌ను డిజిపి కార్యాలయం నుంచి నేరుగా పర్యవేక్షిస్తున్నందున వెంటనే స్పందించాలని ఆదేశించారు. ప్రొబేషనరీ ఎస్సైలు తమ శిక్షణ కాలంలో పనితీరును మెరుగుపరుచుకోవాలని సూచించారు. జిల్లాలో రాత్రి గస్తీ బలగాలను మరింత బలోపేతం చేయాలని, విజిబుల్ పోలీసింగ్‌ను పెంచాలని తెలిపారు. మొబైల్ చెక్ డివైస్‌ల ద్వారా అనుమానితుల వేలిముద్రలు సేకరించాలని సూచించారు. పీజీఆర్ఎస్ పిటిషన్లను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుని వేగంగా పరిష్కరించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక కార్యకలాపాలపై పీడీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. పోక్సో కేసుల్లో 60 రోజులలోపు చార్జ్ షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీలు హుస్సేన్ పీరా, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు శుద్ది జలాలు అంధించడమే లక్ష్యం : ఎం.పి.బైరెడ్డి శబరి



**నందికొట్కూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** పార్లమెంట్ పరిధిలో ఉన్న బడుగు బలహీన వర్గాల కాలనీలలోని ప్రజలకు, పాఠశాలల విద్యార్థులకు శుద్ధి చేసిన వాటర్ అంధించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు,లోక్ సభ టిడిపి డిప్యూటి ఫ్లోర్ లీడర్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్.బైరెడ్డి శబరి అన్నారు. గురువారం నియోజవర్గ పరిధిలోని మిడుతూరు మండలం తలముడిపి గ్రామంలో ఎం.పి.నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఎం.పి.రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతు గ్రామాల ప్రజలు కూడా తమ వంతు భాధ్యతగా వాటర్ ప్లాంట్ల వద్ద పరిశుభ్రత, నీరు వృధాకాకుండా చూడాలి స్న అవసరం ఎంతైన ఉందన్నారు. అలాగే తలముడిపి గ్రామంలోని ఉమా సహిత జటేశ్వరస్వామి వార్త ధ్వజ స్థంభ ప్రతిష్టా కార్యక్రమంలో ఎం.పి. పాల్గోని హోమం, అభిషేకం,నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామంలో గురువారం జరిగిన నాభిశిలా ప్రతిష్ట(బొడ్రాయి) మహోత్సవంలో ఎం.పి. బైరెడ్డి శబరి పాల్గొని విశేష పూజలు చేశారు. గ్రామాలలో ఎం.పి.కి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ మాజీ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి, టిడిపి నాయకులు, మాజీ జడ్పీటిసి నాగేశ్వరరావు, స్వామిరెడ్డి, సీతారామిరెడ్డి, తిమ్మారెడ్డి, పుల్లారెడ్డి, సివిల్ సప్లై రాష్ట్ర డైరెక్టర్ మహేశ్వర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పంచలింగాల చెక్‌పోస్ట్.. తనిఖీ..!

**కారుణ్య నియామకాల పంపిణీ : డిప్యూటీ కమిషనర్ పి. శ్రీదేవి,**



**: కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త** జిల్లా ఎక్సైజ్ అధికారి ఎం. సుధీర్ బాబు ఆధ్వర్యంలో పంచలింగాల ఎక్సైజ్ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి, వాహనాల తనిఖీ విధానంపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎక్సైజ్ శాఖలో విధులు నిర్వహిస్తూ మరణించిన సిబ్బంది కుటుంబాలకు కారుణ్య నియామకాల కింద ఐదుగురు వారసులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ పత్రాలను డిప్యూటీ కమిషనర్ పి. శ్రీదేవి మరియు ఎం. సుధీర్ బాబు అందించారు. నియామక పత్రాలు పొందిన పోతురాజు చంద్రశేఖర్, ఎం. కేదార్నాథ్, క్రాంతి కుమార్ రెడ్డి, సాయి కేశవ్, రవి కుమార్ సింగ్‌లకు కర్నూలు, నంద్యాల ప్రాంతాల్లో పోస్టింగులు ఇచ్చారు. కార్యక్రమంలో ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తుల సదుపాయాలపై ఈవో సమీక్ష..



**శ్రీశైలం ప్రాజెక్ట్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త.** క్షేత్రాన్ని సందర్శించే భక్తులు దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాల పట్ల పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా ఆయా ఏర్పాట్లు ఉండాలని కార్యనిర్వహణాధికారి యం.శ్రీనివాసరావు ఆదేశించారు. గురువారం సాయంకాలం కార్యనిర్వహణాధికారి సౌకర్యాల కల్పన పట్ల సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దేవస్థానం అన్ని శాఖల అధికారులు, అన్ని విభాగాల పర్యవేక్షకుల పాల్గొన్నారు. సమావేశంలో పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెరుగైన సౌకర్యాల కల్పననే దేవస్థానం లక్ష్యమని అన్నారు. దర్శనం ఏర్పాట్లు, మంచినీటి సదుపాయం, అన్నప్రసాదవితరణ, ఉచిత ప్రసాద వితరణ, పారిశుద్ధ్య నిర్వహణ, శౌచాలయాల నిర్వహణ వంటి మౌలిక వసతుల కల్పనపై భక్తుల నుంచి 90శాతం సానుకూలత స్పందనే లక్ష్యంగా పనిచేయాలని అన్ని విభాగాలను ఆదేశించారు. వేసవితీవ్రతను దృష్టిలో ఉంచుకుని భక్తులకు అసౌకర్యం కలగకుండా వుండేందుకు క్షేత్రపరిధిలో మరిన్నిచోట్ల చలువపందిర్లు, ఫైప్‌పెండాల్స్ వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క సిబ్బంది కూడా భక్తులతో మమేకమై సౌకర్యాల కల్పనపట్ల శ్రద్ధవహించాలన్నారు. సిబ్బంది అందరు కూడా భక్తులతో మర్యాదపూర్వకంగా మెలగాలన్నారు. క్షేత్రపరిధిలోని ప్రధాన కూడళ్ళలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు. ఈ చలి వేంద్రాలలో మంచినీటితో పాటు భక్తులకు ఉచితంగా మజ్జిగను కూడా అందించాలన్నారు. అన్నప్రసాదాలు మరింత రుచికరంగాను మరియు కాలాతీతం కాకుండా తయారు చేయించాలని అన్నప్రసాదవితరణ విభాగాన్ని ఆదేశించారు. భక్తుల నుంచి పూర్తిస్థాయి సంతృప్తి వచ్చేవిధంగా అధికారులందరు కూడా క్షేత్రస్థాయిలో ఆయా ఏర్పాట్లను నిరంతర పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. ఎప్పటికప్పుడు ఏర్పాట్లను మెరుగుపరుస్తుండాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీకార్యనిర్వహణాధికారిణి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, సహాయ కార్యనిర్వహణాధికారులు, సంపాదకులు, ప్రజాసంబంధాల అధికారి, అన్నివిభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించండి..



**చాగలమర్రి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీ టీచర్స్ ఏఐటీయూసీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ చంద్రకళ ఆధ్వర్యంలో గురువారం చాగలమర్రి తహసీల్దార్ ఫణీంద్రుడు కి వినతి పత్రం సమర్పించారు. కనీస వేతనాలు 26, వేల రూపాయలు ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వానికి వినతి పత్రంలో తెలియజేశారు. అంగన్వాడి సెంటర్లకు మే నెల పూర్తిగా సెలవులు ఇవ్వాలన్నారు. హెల్పర్స్ పదోన్నతుల జీవోను సవరించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా మార్చాలి. అంగన్వాడి టీచర్లకు అదనపు పనులైన సర్వేలు, పెన్షన్ల పంపిణీ, బిఎల్ఓ డ్యూటీ, తదితర పనులను అప్పగించ రాదని డిమాండ్ చేశారు. ఎండలు అధికంగా ఉండడం వలన ప్రీ స్కూల్ పిల్లలు సెంటర్‌కు రాలేని పరిస్థితి ఉందన్నారు. కాబట్టి సెలవులుతప్పక ఇవ్వాలని డిమాండ్‌చేశారు. అనేక సమస్యలు అంగన్వాడి టీచర్లకు ఉన్నాయని ప్రభుత్వం వెంటనే విచారించి పరిష్కరించాలని కోరారు. మెమోరండం సమర్పించిన వారిలో అంగన్వాడి టీచర్లు రజిని, అంగన్వాడి సహాయకులు జ్యోతి, భార్గవి, గుర్రమ్మ, మేరీ, ఉన్నారు.

## కందూరి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విరుపాక్షి



**చిప్పగిరి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రం చిప్పగిరిలో కొండా అర్జున్, కొత్తకోట రామకృష్ణ నిర్వహించిన సత్తార్ స్వామి, భం భం స్వామి కందూరి కార్యక్రమంలో ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే విరుపాక్షి కి పెద్ద ఎత్తున బాణాసంచా పేలుస్తూ పూలమాలలు, శాలువాళ్ళతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ మైనార్టీ సంఘం అధ్యక్షులు సర్వర్ ఖాన్, కుందనగుర్తి శేఖర్, మండల వైఎస్సార్సీపీ యూత్ అధ్యక్షులు కొండా పెద్దన్న, పాల్గొన్నారు.

## పారిశుద్ధంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**వెల్దుర్తి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** పారిశుద్ధంపై నిర్లక్షయం వహిస్తే చర్యలు తీసుకుంటామని డి ఎల్ పి ఓ లక్ష్మి అన్నారు. వెల్దుర్తి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని రామళ్లకోట రోడ్డు లో ఉన్న వంతెన పక్కన చేపడుతున్న పారిశుద్ధ పనులను గురువారం డిఎల్పిఓ లక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. డిప్యూటీ ఎంపీడీవో రవి కిషోర్ తో కలిసి వంతెనపై పట్టణ ప్రజల సౌకర్యార్థం ఉదయం, సాయంత్రం వాటిపై కూర్చునేందుకు ఏర్పాటు చేసిన బెంచీలను ఆమె పరిశీలించారు. పట్టణ ప్రజల కోసం వాటిని ఏర్పాటు చేయడంపట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఈవో కె.లక్ష్మీ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఫిల్టర్ బెడ్లు, మోటార్ల పరిశీల



**కౌతాళం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కౌతాళం మండలంలో అధికారులు తనిఖీ చేశారు. గురువారం ఎంపీడీఓ పి. గోపాల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నాగమల్లయ్య, కౌతాళం ఇంచార్జ్ సెక్రెటరీ యోగేశ్వర్ రెడ్డి, కలిసి రాజనగర్ గ్రామంలోని సీపీడబ్ల్యూఎస్ పథకం, ఎస్ఎస్ ట్యాంక్ ఫిల్లింగ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ ట్యాంక్ వద్ద ఫిల్టర్ బెడ్లు, మోటార్ల పనితీరును అధికారులు సమగ్రంగా తనిఖీ చేశారు. నీటి శుద్ధి ప్రక్రియ సక్రమంగా జరుగుతోందా లేదా అన్నది పరిశీలిస్తూ, ఎక్కడైనా లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సిబ్బందికి సూచించారు. అలాగే మోటార్లు నిరంతరం పనిచేసేలా అవసరమైన మరమ్మత్తులు చేపట్టి, నీటి సరఫరాలో అంతరాయం రాకుండా చూడాలని ఆదేశించారు. పనుల పురోగతిపై అధికారులు సంతృప్తి వ్యక్తం చేస్తూనే, వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. గ్రామ ప్రజలకు నిరంతరంగా స్వచ్ఛమైన తాగునీరు అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. వేసవిలో నీటి కొరత లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయముతోనే అధిక దిగుబడులు..!



**పెద్దకడుబూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** గ్రామీణ రైతులు ప్రకృతి వ్యవసాయాన్ని అలవాటు చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయంతోనే అధిక దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయ అధికారిణి సువరిత, ఉద్యాన వన శాఖ అధికారిణి అపర్ణ లు అన్నారు. గురువారం పెద్దకడుబూరు మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ఆర్థిక సహకారం రైతులకు పీఎండీఎస్ 40 విత్తన కిట్లు పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ డ్రై సోయింగ్ విధానం భూమి సారాన్ని పెంచి ఎల్నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు సహాయపడుతుందని తెలిపారు. అధిక దిగుబడి రసాయనాలు లేని ఆరోగ్యకరమైన ప్రకృతి వ్యవసాయాన్ని రైతులందరూ అలవాటు చేసుకోవాలన్నారు నవధాన్యాల సాగుతో భూసారాన్ని కాపాడుకుంటే పొలంలో రసాయన ఎరువుల వాడకం తగ్గుతుందని తెలిపారు. ఈ దిశగా రైతులందరూ ఆలోచించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు పొందేలా కృషి చేయాలన్నారు. అజీమ్ ప్రేమ్ జీ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎనోష్ రఫా, ఫీల్డ్ కోఆర్డినేటర్ హరికృష్ణ మరియు భాష ప్రకృతి వ్యవసాయ ఫీల్డ్ మాస్టర్ ట్రైనర్లు శ్రీశైలం యాదవ్, అనిల్ కుమార్ తోపాటు ప్రకృతి వ్యవసాయం రైతులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవాలయానికి విరాళం అందజేత



**బనగానపల్లె, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** మండలంలోని నందవరం గ్రామంలో వెలిసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానానికి భక్తులు ఉదారంగా విరాళం అందజేశారు. నంద్యాల జిల్లా బనగానపల్లె వాస్తవ్యులు [illegible] శ్రీనివాసులు, వారి ధర్మపత్ని లక్ష్మీదేవి, కుమారుడు నరేష్ బాబు, కోడలు లక్ష్మి రాజేశ్వరి మరియు కుటుంబ సభ్యులు కలిసి ఆలయ అభివృద్ధి కోసం రూ. 1,04,116/ విరాళంగా సమర్పించారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జున రెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ మర్యాదలతో సత్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఫ్యాప్టో రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయండి



**బనగానపల్లె, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల సాధన కోసం విజయవాడ ధర్నా చౌక్‌లో ఏప్రిల్ 25, 26, 27 తేదీలలో నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలను జయప్రదం చేయాలని ఏపీటీఎఫ్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు బేరి మాధవస్వామి పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బస్తిపాడు వద్ద రిలే నిరాహార దీక్షల కరపత్రాలను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగులు మరియు ఉపాధ్యాయుల పలు ముఖ్య సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన పేర్కొన్న ప్రధాన **డిమాండ్లు ఇవి:** 192004కు ముందు నోటిఫికేషన్ ద్వారా నియమితులైన ఉద్యోగులు, ఉపాధ్యాయులకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన మెమో నం. 57 ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి. 12వ పీఆర్సీ కమిటీని నియమించి 30 మధ్యంతర భత్యం ప్రకటించాలి. పెండింగ్ లో ఉన్న కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలి. సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించాలి. ఏకీకృత సర్వీస్ రూల్స్ అమలు చేసి, ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ పాఠశాలలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, ఎంఈఓ, జేఎల్, డైట్ లెక్చరర్ పోస్టులకు ప్రమోషన్లు కల్పించాలి. ఈహెచ్ఎస్ పథకం కింద ఉద్యోగులు, ఉపాధ్యాయులకు ఎటువంటి ఆర్థిక భారం లేకుండా అన్ని ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించాలి. ఈ డిమాండ్ల సాధన కోసం నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు కోదండ రాముడు, నాగ మాధవి, బేబీ సుజాత, లక్ష్మీదేవి, వెంకటలక్ష్మి, విజయ్ కుమారి, రమాదేవి, శాంతకుమారి పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజం కోసం అవగాహన ర్యాలీ..

**బనగానపల్లె, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ రహిత సమాజం"పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత ఆధ్వర్యంలో, ఉర్దూ విభాగం అధ్యాపకురాలు ఏ. కౌసల్యాదేవి సమన్వయంతో జరిగింది. ఈ సందర్భంగా డా. ఎస్. లలిత మాట్లాడుతూ, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వినియోగాన్ని అరికట్టడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. అధ్యాపకురాలు ఏ. కౌసల్యాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులు "సే నో టు డ్రగ్స్" వంటి నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ నీతమ్మతో పాటు ఇతర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు..



**చాగలమర్రి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** విద్యతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ప్రధానోపాధ్యాయుడు దావూద్ అన్నారు. గురువారం నగల్లా పాడు ప్రభుత్వ ప్రాథమిక హెచ్ఎం దావూద్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులకు ఇంటింటా కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలుకూడా అన్నివసతులు కలిగి, మంచి ఉపాధ్యాయులచే విద్యను బోధించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, సమ దుస్తులు, బూట్లు, టై తదితర ఆధునిక పరికరాలతో విద్యను బోధించడం జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజన విషయంలో మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం విద్యార్థిని విద్యార్థులకు ఆకుకూరలు కాయగూరలు మంచి పౌష్టికాహారంతో అందించడం జరుగుతుందన్నారు. ఇంత ప్రచారంలో భాగంగా ఉపాధ్యాయుడు శ్రీనివాసరెడ్డి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థి బస్సు సర్వీసును కొనసాగించాలి



**కర్నూలు అర్బన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** కర్నూల్ టు కొత్తకోట వరకు విద్యార్థి బస్సు సర్వీసును మే 10 వ తారీకు వరకు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ కోడుమూరు ఇంచార్జ్ అనంతరత్నం మాదిగ, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి సయ్యద్ నవీద్, మాజీ ఉపాధ్యక్షుడు రియాజ్ భాషా, 48 వార్డ్ ఇంచార్జ్ షేక్ షబ్బీర్, మూడో వార్డు ఇన్చార్జ్ జావిద్ భాష మరియు డిగ్రీ విద్యార్థి విద్యార్థినీలు కలిసి కర్నూల్ ఆర్టీసీ ఆర్ఎం శ్రీనివాసులు కు వినతి పత్రం సమర్పించారు. అనంతర్నత్న మాదిగ మాట్లాడుతూ ప్రభుత్వం స్కూళ్లకు ఎండాకాలం సెలవులు ప్రకటించడంతో విద్యార్థి బస్సు సర్వీసును నిలిపివేస్తామని ఆర్టీసీ అధికారులు చెప్పడంతో డిగ్రీ విద్యార్థులు బెంబేలెత్తారు. విషయం తెలుసుకున్న అనంతరత్నం మాది గ డిగ్రీ విద్యార్థులకు సెలవులు ప్రకటించే వరకు కర్నూల్ టూ కొత్తకోట విద్యార్థి బస్సు సర్వీస్ ను మే 10వ తారీకు వరకు కొనసాగింప చేయాలని ఆర్టీసీ ఆర్ ఎం శ్రీనివాసులు ను కోరినట్లు తెలిపారు. అందుకు ఆర్ ఎం ఓ శ్రీనివాసులు స్పందిస్తూ బస్సు సర్వీసును కొనసాగించేలా హామీ ఇచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఆర్ఎంవోకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## శాయి స్పోర్ట్స్ హాస్టల్ తరలింపుపై కర్నూలులో క్రీడాకారుల ఆందోళ..



**కర్నూలు స్పోర్ట్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలో ఉన్న శాయి (శీతి) స్పోర్ట్స్ హాస్టల్‌ను తిరుపతికి తరలించాలన్న శాయి అధికారుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ గురువారం 200 మందికి పైగా క్రీడాకారులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. అవుట్‌డోర్ స్టేడియం ఎదుట గుమిగూడిన క్రీడాకారులు, కోచ్‌లు, క్రీడాభిమానులు ప్లేకార్డులు ప్రదర్శిస్తూ "సేవ్ శాయి హాస్టల్", కర్నూలు క్రీడాకారుల భవిష్యత్తును కాపాడండి" అంటూ నినాదాలు చేశారు. జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో పలు క్రీడా విభాగాలకు చెందిన జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులు, ఈడా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు సునీల్ కుమార్, నాగరత్నమయ్య మాట్లాడుతూ, గత 25 ఏళ్లుగా కర్నూలు అవుట్‌డోర్ స్టేడియంలోని శాయి హాస్టల్ వందలాది మంది క్రీడాకారులకు శిక్షణ ఇస్తూ అనేక మంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేసింది. ఇప్పుడు చిన్నచిన్న సమస్యలను సాకుగా చూపి హఠాత్తుగా హాస్టల్‌ను తిరుపతికి తరలించే ప్రయత్నం చేయడం సరికాదు. దీనివల్ల కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలకు చెందిన పేద, మధ్య తరగతి క్రీడాకారుల భవిష్యత్తు అంధకారమవుతుంది" అని ఆందోళన వ్యక్తం చేశారు. తిరుపతికి వెళ్లి శిక్షణ పొందే ఆర్థిక స్థోమత చాలా మంది క్రీడాకారులకు లేదు. దీంతో వారు క్రీడలకు దూరం కావాల్సిన పరిస్థితి వస్తుంది. రాయలసీమలో వెనుకబడిన జిల్లాగా ఉన్న కర్నూలులో ఉన్న ఒక్క శాయి హాస్టల్‌ను కూడా తీసేస్తే ఇక్కడి క్రీడా రంగం పూర్తిగా కుదేలవుతుంది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. హాస్టల్ తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, కర్నూలులోనే హాస్టల్‌ను కొనసాగించాలని జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. అవసరమైతే తిరుపతిలో కొత్త హాస్టల్ ఏర్పాటు చేసుకోవాలని, కానీ కర్నూలు హాస్టల్‌ను మాత్రం తరలించవద్దని సూచించారు. ప్రభుత్వం తమ డిమాండ్‌ను పట్టించుకోకపోతే జిల్లాలోని అన్ని క్రీడా సంఘాలను, విద్యార్థి సంఘాలను, ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. త్వరలో జిల్లాలోని స్థానిక ఎమ్మెల్యేలను కలసి వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పలువురు సీనియర్ కోచ్‌లు, మాజీ క్రీడాకారులు కూడా సంఘీభావం తెలిపారు.

## అంగన్వాడీ వర్కర్లకు సెన్సస్ డ్యూటీలు రద్దు చేయాలి



**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** అంగన్వాడీ వర్కర్లకు సెన్సస్ మరియు ఇతర అదనపు డ్యూటీలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మిగనూరులో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం, మున్సిపల్ కమిషనర్ కార్యాలయం ముందు అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి బి. గోవర్ధనమ్మ, సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బి. రాముడు, మండల ఉపాధ్యక్షుడు ఎ. సురేష్ మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నప్పటికీ, ప్రభుత్వాలు వారికి సరైన ప్రాధాన్యం ఇవ్వడంలేదని విమర్శించారు. గత ప్రభుత్వం మోసం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నదని ఆరోపించారు. ఇప్పటికే గర్భిణీలు, బాలింతలు, 06 ఏళ్ల పిల్లలకు సంబంధించిన సంక్షేమ పథకాలను అమలు చేయడంలో అంగన్వాడీ వర్కర్లు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో సెన్సస్, బిఎల్‌వో వంటి అదనపు డ్యూటీలు అప్పగించడం వల్ల వారు మానసికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అందువల్ల తక్షణమే సెన్సస్ డ్యూటీలు, బిఎల్‌వో డ్యూటీలు రద్దు చేయాలని, ఇకపై అదనపు బాధ్యతలు అప్పగించకూడదని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు నీరజ, శిరోమణి, భాగ్యమ్మ, చిట్టెమ్మ, నాగలక్ష్మి, లక్ష్మీదేవి, సుమిత్రమ్మ, అత్తర్ బాను, సుమలత, జ్యోతి, సరిత, హేమలత, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

## కేసుల ఛేదనలో ప్రతిభ.. పోలీసులకు గౌరవం..



**ఎమ్మిగనూరు టౌన్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణ పోలీస్ స్టేషన్‌లో వివిధ కేసులను ఛేదించడంలో ప్రతిభ కనబరచిన పోలీస్ అధికారులు, సిబ్బందిని డీఐజీ విక్రాంత్ పాటిల్ (జిల్లా ఇంచార్జ్ ఎస్పీ) ప్రశంసా పత్రాలతో సత్కరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు డీఎస్పీ మరివాడ భార్గవి ఆధ్వర్యంలో పోలీసులు ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడిన నిందితులను పట్టుకొని, వారి వద్ద నుంచి సుమారు 12 వాహనాలను స్వాధీనం చేసుకుని బాధితులకు తిరిగి అందజేశారు. అలాగే వివిధ కేసుల్లో వేగంగా స్పందించి బాధితులకు న్యాయం చేయడంతో పాటు, పట్టణంలో జరుగు తున్న క్రికెట్ బెట్టింగ్‌పై చర్యలు తీసుకుని సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. పట్టణంలో చట్టవ్యవస్థను కాపాడుతూ సమర్థంగా విధులు నిర్వహిస్తున్న ఎమ్మిగనూరు పోలీస్ సిబ్బందిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ మద్దిలేటి, కానిస్టేబుళ్లు రఘు, హుస్సేన్ బాషా, సుధాకర్, గోపాల్‌లను డీఐజీ విక్రాంత్ పాటిల్ అభినందించారు. అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా, ఎమ్మిగనూరు డీఎస్పీ మరివాడ భార్గవి పాల్గొన్నారు.

## భవిష్యత్ అవకాశాలకు ఇంగ్లీష్ కీలకం



**బనగానపల్లె, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఇంగ్లీష్ లాంగ్వేజ్ డే వేడుకల్లో ప్రిన్సిపాల్ డా. ఎస్. లలిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భవిష్యత్తులో ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలంటే ఇంగ్లీష్ భాషపై పట్టు ఎంతో అవసరమని తెలిపారు. ఇంగ్లీష్ భాష విస్తృతమైన జ్ఞానాన్ని అందించడమే కాకుండా ప్రపంచాన్ని అనుసంధానించే వంతెనగా పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రముఖ కవి విలియం షేక్స్పియర్ ఇంగ్లీష్ భాష అభివృద్ధికి చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా ఆమె గుర్తుచేశారు. విద్యార్థులు ఇంగ్లీష్‌ను నేర్చుకోవడమే కాకుండా, రోజువారీ జీవితంలో మాట్లాడే అలవాటు చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంగ్లీష్ లెక్చరర్ డా. జి. నీతమ్మ మాట్లాడుతూ, సోషల్ మీడియా వంటి ఆధునిక వేదికలను ఉపయోగించి ఇంగ్లీష్ నేర్చుకునే పద్ధతులను వివరించారు. వివిధ యాప్‌లు, వీడియోలు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా భాషా నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలో విలియం షేక్స్పియర్ జీవితం మరియు రచనలపై అవగాహన పెంపొందించేందుకు ఆన్‌లైన్ క్విజ్ నిర్వహించారు. ఈ క్విజ్ విద్యార్థులకు ఉపయుక్తమైన అభ్యాస అనుభవాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా. జె. వసుందరమ్మ, శ్రీమతి ఎ. కౌసల్య దేవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతా నవమి



**కర్నూలు విద్య, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో శ్రీఅభయాంజనేయస్వామి ప్రఖండ శ్రీసద్గురు త్యాగరాజ సీతారామాలయం హరిశ్చంద్ర శరీన్ నగర్‌లో సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్య క్రమానికి ప్రధాన వక్తగా విచ్చేసిన మాతృశక్తి రాష్ట్ర కో కన్వీనర్ జంపాల రాధిక మాట్లాడుతూ శ్రీరాముని ధర్మపత్ని సీతాదేవి మహావ్రత జనకుడి కుమార్తెగా శ్రీరామచంద్రుడి భార్యగా మహాసాధ్వి సీతమ్మ తల్లిగా మనందరికి తెలుసు కానీ సీతా మహాశక్తి స్వరూపిని జనకుడికి నాగలి చాలులో దొరక్కముందుకు రామచంద్రుని వివాహమాడకముందు కూడ ఆ శక్తి ఉంది. సీతమ్మ పేరుతో సీతోపనిషత్తు అని ఆదర్వాన వేదంలో ఓ ఉపనిషత్తే ఉందన్నారు. మరోవక్త మాళిగి పావని మాట్లాడుతూ సీతాదేవిని చూచి మనం నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని ఆమె భర్త అడుగుజాడల్లో అంటే ధర్మానికి ప్రతీక అయిన రాముడికి భార్యగా నడిపించిందని అడవిలో శ్రీవాల్మీకి మహర్షి ఆశ్రమంలో లవకుశలను కనిను పెంచి పెద్దచేసి సర్వగుణ సంపన్నులుగా తీర్చిదిద్దిందని వారిని రామభక్తిని బోధించి కుటుంబ గౌరవాన్ని కాపాడిందని కొనియాడారు. లావణ్య, లక్ష్మీదేవి, సంధ్యారాణి, లక్ష్మీ, ఆశ్విని, అనురాధ, ఉషా, అంజలి, లావణ్య పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి

- ఎంఈవో నాగరాజు



**కొత్తపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉన్న నేపథ్యంలో విద్యార్థులు తగు జాగ్రత్తలు పాటించాలని ఎంఈవో నాగరాజు పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎండకాలంలో ఎండ అధికంగా ఉన్నందున ఏవరు బయట తిరగరాదన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పిల్లలు బయటకు వెళ్లకుండా పుస్తకాలు చదవడం, ఇంట్లో ఆడుకోవడం వంటి పనులు చేయాలి. అదేవిధంగా వేసవిలో ఈత కోసం చెరువులు, బావుల వద్దకు వెళ్లె ప్రమాదం ఉందని తల్లిదండ్రులు ఈత సరదాల పేరుతో పిల్లలను ఒంటరిగా నీటి వనరుల వద్దకు పంపరాదన్నారు. విద్యార్థుల పట్ల వారి తల్లిదండ్రులు తగుజాగ్రత్తలతో ఉండి వారిని సంరక్షిస్తు ఉండాలన్నారు. పిల్లలకు ఒంటరిగా సైకిళ్ల ఇతర వాహనాలతో రోడ్లపైకి పంపరాదన్నారు. ఈజాగ్రత్తలు పాటించడం ద్వారా వేసవిలో పిల్లలు ఆరోగ్యంగా సురక్షితంగా ఉండవచ్చన్నారు. ఎక్కడైనా వేసవిలో అదనపు తరగతులు నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

## ఆళ్లగడ్డ ఆవోపా అధ్యక్ష కార్యదర్శులుగా సత్యనారాయణ, గోవిందరాజులు



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ ఆవోపా నూతన కమిటీ అధ్యక్షులుగా టంగుటూరి సత్యనారాయణ, కార్యదర్శిగా నూరే గోవిందరాజులు, ట్రెజరర్‌గా వంకదార రాజేంద్ర ప్రసాద్‌లు ప్రమాణస్వీకారం చేశారు. గురువారం స్థానిక ఆవోపా కార్యాలయంలో ఆళ్లగడ్డ ఆవోపా 2026-28 నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆవోపా రాష్ట్ర కో ఆర్డినేటర్ మల్లిపెద్ది నాగేశ్వర్‌రావు (కర్నూలు) ముఖ్య అతిథిగా హాజరయి అధ్యక్షులు, కార్యదర్శి, ట్రెజరర్ సభ్యులు, వివిధ సేవా కార్యక్రమాల బాధ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఆయన ఆవోపా సేవలను కొనియాడారు. ఆవోపా రాష్ట్ర వైస్ ప్రసిడెంట్ కశెట్టి ప్రభాకర్‌రావు, అధ్యక్షులు గంగిసెట్టి వెంకటసుబ్బయ్య, సభ్యులు, మహిళా విభాగం సభ్యులు పాల్గొన్నారు.

## గాలివాన భీభత్సం..

: దెబ్బతిన్న మామిడి, ఆరటి, బొప్పాయి తోటలు : విద్యుత్‌శాఖకు తీవ్ర నష్టం



**రుద్రవరం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** గాలి వాన భీభత్సంతో మామిడి, ఆరటి, బొప్పాయి తోటలు దెబ్బతిన్నాయి, విద్యుత్ స్థంభాలు నేలకూలడంతో విద్యుత్‌శాఖకు తీవ్ర నష్టం వాటిల్లింది. మండల కేంద్రమైన రుద్రవరంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం అనుకోకుండా సంభవించిన గాలివాన భీభత్సవంతో మామిడి, ఆరటి, బొప్పాయి తోటలు నేలకొరికి దెబ్బతిన్నాయి. విద్యుత్ స్థంభాలు నేలకూలాయి. రుద్రవరం, ఆళ్లగడ్డ ప్రధాన రహదారి వెంట భారీ వృక్షాలు నేలకూలడంతో రాకపోకలకు అంతరాయం కలిగించాయి. గాలివాన దెబ్బకు సుమారు 40 విద్యుత్ స్థంభాలు నేల కూలాయని కూలిన విద్యుత్ స్థంభాల స్థానంలో కొత్తవాటిని ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందించినట్లు విద్యుత్‌శాఖ ఏఈ రాజశేఖర్ తెలిపారు. రుద్రవరం గ్రామపరిధిలోని మామిడి తోటలు, ఆర్ నాగులవరం గ్రామ పరిధిలో ఆరటి, బొప్పాయి తోటలు, మండలంలోని పలు గ్రామాల్లో వరి పంట దెబ్బతిన్నాయని దీంతో రైతులకు నష్టం వాటిల్లిందని సంబంధిత అధికారులు స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరారు.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణాధ్యక్షులు సంజయ్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన మీడియాసమావేశంలో వారు మాట్లాడారు. ఆదోని పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్లయు తీసుకోకుండా విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. పట్టణంలో విచ్చలవిడిగా విద్యార్థుల ఇంటికి వెళ్లి తమ పాఠశాలలో చేర్పించండి అంటూ ఇబ్బంది పెడుతున్నా, పుస్తకాలు, టై బెల్టు పేరుతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేస్తున్న యజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. డిప్యూటీ డీఈఓ తన కార్యాలయంలో ఉండకుండా ఎప్పుడూ చూసినా అక్కడ ఉన్నా ఇక్కడ ఉన్నాననే చెబుతున్నారన్నారు. వెంటనే ఆయనపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు జగన్, యశ్వంత్, ఉత్తేజ్, ఉదయ్ పాల్గొన్నారు.

## దివిజ గంగను భువికి తీసుకొచ్చిన మహానుభావుడు భగీరథుడు..



**సజ్జలగుడ్డం (కోసిగి), ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** ఎక్కడో స్వర్గంలో ఉన్న గంగాదేవిని భూమిపైకి తీసుకొచ్చిన మహానుభావుడు భగీరథుడని ఉప్పర (సగర) సంఘం నాయకులు అన్నారు. గురువారం కోసిగి మండలంలోని సజ్జలగుడ్డం గ్రామంలో ఉప్పర కులసంఘం ఆధ్వర్యంలో భగీరథ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో పవిత్రమైన గంగా నది వైపు ప్రజలు చూస్తున్నారని, దివిజ నుండి భువికి భగీరథుడు తీసుకొచ్చాడని ఈలాంటి పవిత్ర గంగానది మన భారతదేశంలో ఉండడం భారతీయులుగా మనం చేసుకున్న అదృష్టమని, ఈలాంటి పవిత్రమైన కార్యంను నిర్వహించిన భగీరథుడిని స్మరించుకోవడం అందరు చేసిన పుణ్యమని వారు అనా న్నరు. భగీరథుడి పట్టుబడ్డి గంగాదేవిని ఇలకు తీసుకొచ్చి దేశాన్ని, ప్రపంచాన్ని పునీతం చేయడం జరిగిందనా న్నరు. ఈలాంటి వారి వారసులుగా చెప్పుకోవడం ఉప్పర(సగర) సంఘస్తులుగా పుట్టడం ఆజన్మాంతం చేసుకున్న పుణ్యమని వారు స్మరించుకునా న్నరు. అనంతరం భగీరథుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. కోసిగి మండల ఉప్పర (సగర) సంఘం నాయకులు, బిజేపి జిల్లా నాయకులు, పాల్గొన్నారు.

## పెట్రోలు, డీజిల్ కృత్రిమ కొరతను ఆపాలి

**నందికొట్కూరు, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పట్టణంలోని పెట్రోలు బంక్ యజమానులు ప్రజలను ఇబ్బంది పెట్టి అధనంగా అమ్ముకునేందుకు పెట్రోల్ డీజిల్ కృత్రిమ కొరతను సృష్టించి వాహానాల దారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎం.ఎల్)లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం స్తానిక పెట్రోల్ బంక్‌లలో పెట్రోలు లేదని చెప్పడంతో వాహానాలతో పెట్రోలు బంక్‌లు కిక్కిరిసి పోయాయి. అక్కడ దొరుకుతోంది ఇక్కడ దొరుకుతదోందని పుకార్లు షికార్లు చేయడంతో వాహానాదారులు పరుగులు పెట్టారు. దీనిపై ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతు పెట్రోలు కొరత లేకపోయిన కృత్రిమ కొరతను చేసి అధిక ధరలకు అమ్మడం దారుణమని దీనిపై వెంటనే సంభంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, నాయకులు, వాహానాదారులు డిమాండ్ చేశారు.

## నీటి మోటార్‌కు మరమ్మతులు

**మంత్రాలయం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** మంత్రాలయం మండల పరిధిలోని చెట్నెహళ్లి గ్రామంలో నది ఒడ్డున ఉన్న నీటి మోటార్ గత కొన్ని రోజులుగా చెడిపోయింది. ఈ విషయాన్ని గ్రామ టీడీపీ నాయకులు టీడీపీ ఇన్‌చార్జి ఎన్.రాఘవేంద్రరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు గురువారం గ్రామ టీడీపీ నాయకులు మంచాల సొసైటీ డైరెక్టర్ చాపల నాగేష్ గురువారం నీటి మోటార్‌కు మరమ్మతులు చేయించారు. అనంతరం మోటార్ ఆన్ చేసి నీటిని విడుదల చేశారు. గ్రామ ప్రజలు కొన్ని రోజులుగా నీటి సమస్యతో ఇబ్బందులు పడేవారని, గ్రామస్తులకు కొంత వరకు నీటి పరిష్కారమయ్యిందని ఆయన తెలిపారు.

## నిబంధనలకు విరుద్ధంగా.. అక్రమ.. లేఅవుట్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని అధికారులు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ లేఅవుట్ల కారణంగా ప్రభుత్వానికి ఆదాయం కోల్పోవడమే కాకుండా, సాధారణ ప్రజలు మోసపోయే పరిస్థితి నెలకొంటుందని అంటున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు వెంటనే స్పందించి దర్యాప్తు జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఆదోని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ బాల మద్దయ్య వివరణ కోరగా వెంచర్ నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా కేవలం 20 అడుగుల రోడ్డు వేసి అనుమతులు లేకుండా ప్లాట్ల ప్రకారము రాళ్లు పాతి ఉన్నప్పటికీ గతంలో వెళ్లి తొలగించాము ఇప్పుడు కూడా వీరిపై చర్యలు తీసుకుంటాము ఎటువంటి అనుమతులు లేవు.

# ధ్వజ స్థంభం ప్రతిష్టాపన.. నవగ్రహాలు స్థాపన.. : దర్శించుకున్న ఎంఎల్ఎ..



**సజ్జలగుడ్డం (కోసిగి), ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** కోసిగి మండలంలోని సజ్జలగుడ్డం గ్రామంలో నూత నంగా మల్లికార్జున స్వామి నవగ్రహ, ధ్వజ స్థంభ ప్రతిష్టాపతో పాటు,యంత్ర ప్రతిష్టాపన జరిగింది.. గత మూడు రోజులుగా మల్లేశ్వర స్వామికి ప్రత్యేక పూజలను నిర్వహించి గురువారం నవగ్రహాలుతో పాటు గుడికి సంబందించి ధ్వజ స్థంభాన్ని ప్రతిష్టించారు.. గ్రామ పెద్దల సహ కారంతో గ్రామస్తులు అందరు కలసి ఈ కార్యక్రమాలను నిర్వహించినట్లు సజ్జలగుడ్డం గ్రామ పెద్దలు తెలిపారు.. ఇక గురువారం జరిగిన ఈ నూతన ప్రతిష్టాపన కార్యక్రమానికి సంబందించి ఉదయం నుండే సర్వ దేవత ప్రతిష్ట హోమం, దిష్టిబలి, పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించి తీర్ధ ప్రసాదాలను భక్తులకు అందించారు.. గ్రామంలో ఉన్న ప్రతి ఇంటికి చెందిన ఆడపిల్లలు ఒడి బియ్యంను పోసుకున్నారు. గ్రామంలో కుల,మతాలకు అతీతంగా గ్రామంలోని ప్రతి ఒక్కరు పండుగను చేసుకుని సంబరాలను నిర్వహించుకున్నారు. అనంతరం భక్తి శ్రద్దలతో ప్రొక్లైనర్ ద్వారా అతిపెద్ద ధ్వజ స్థంభాన్ని ఆంజినేయ స్వామి ఆలయం ఎదుట ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో వందలాది భక్తులకు అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.. గ్రామం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు..

**: నూతనంగా ప్రతిష్టించిన నవగ్రహాలు, ధ్వజస్థంభాన్ని దర్శించుకున్న ఎంఎల్ఎ..**

దేవతల పూజలతో నవగ్రహాల కరుణతో ధ్వజ స్థంభం ఏర్పాటుతో గ్రామం సుభిక్షంగా ఉండాలని, గ్రామ రైతుల కష్టాలు తీరాలని ఎంఎల్ఎ బాలనాగి రెడ్డి అన్నారు.. కోసిగి మండల పరిధిలోని సజ్జల గుడ్డం గ్రామంలో నిర్వహించిన నవగ్రహాలు, ధ్వజ స్థంభం ప్రతిష్టాపనలో ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, జిల్లా వైకాపా నాయకులు మురళీధర్‌రెడ్డి, మండల నాయకులు బెట్టన్నగౌడ్‌లతో కలసి ఎంఎల్ఎ పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఎక్కడైన ఎప్పుడైన గ్రామం కానీ, దేశం కానీ సుభిక్షంగా ఉండాలంటే దేవతల కరుణ ఆ గ్రామంపై ఉండాలన్నారు. దేవతలకు నిత్యం పూజలు నిర్వహిస్తే దేవతలు ఆ ప్రాంతాన్ని సుభిక్షంగా ఉంచుతారని, ఇందులో భాగంగానే సజ్జల గుడ్డం గ్రామంలో నవగ్రహాలు, నూతన ధ్వజ స్థంభం ప్రతిష్టాపన చేయడం గ్రామ ప్రజలు చేసుకున్న గొప్ప భాగ్యమనా న్నరు. అనంతరం ఆయా దేవతలను సందర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాడుగేని నాగరాజు, చూడి బసిరెడ్డి, గ్రామస్తులు, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కేఈ



**పత్తికొండ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** పట్టణంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ గురువారం ప్రారంబించారు. కరెంట్ ఆఫీసు ఎదురుగా రాందాసు నగర్‌లో రూ.70లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు, స్టేట్ బ్యాంక్ దగ్గర నుండి కటిక వీధి వరకు రూ.43లక్షలతో వేసిన సిసి రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ప్రజలకు రవాణా సౌకర్యం సులభంగా ప్రయాణించేందుకు చందోలి రోడ్డు.బుగ్గవంక బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేశారు. రైతులు తమ పొలాలకు వెళ్ళేందుకు ఆరుమాసాలలో పూర్తిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. డిఈ శేషప్ప,టిడిపి నాయకులు వెంకటపతి,తెలుగు యువత రాష్ట్ర ప్రతినిధి బత్తిని లోక్‌నాథ్, కేపి బ్రహ్మయ్య పాల్గొన్నారు.

## సెలవులను వృధా చేయకుండా గ్రంధాలయాలకు వెళ్ళాలి

**పత్తికొండ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** ఈ నెల 24 నుండి వచ్చే వేసవి సెలవుల కాలాన్ని వృదా చేయకుండా గ్రందాలయాలకు వెళ్ళి మంచి పుస్తకాలను చదవాలని మండల విద్యాధికారి-2 గాజుల రమేష్ తెలిపారు. గురువారం స్తానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జరగుతున్న సాంస్కృతిక వారోత్సవాల ముగింపు వేడుకలకు ఎంఈఓ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. గత వారం రోజులుగా ప్రధానోపాధ్యాయురాలు కాటం శ్రీదేవి ఆధ్వర్యంలో జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలు, వకృత్వపు పోటీలు, క్రీడలలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీలకు బహుమతులను ఎంఈఓ పంపిణి చేశారు. 9వ తరగతి విద్యార్థిని చందుశ్రీ నాట్యం పలువురిని ఆకట్టుకోగా 6వ తరగతి విద్యార్థిని విష్ణుప్రియ, 8వ తరగతి రాధాజననీ చేసిన శాస్త్రీయ నృత్యం ప్రదర్శించి ప్రశంసలు అందుకున్నారు. ప్రతిభ కనపరిచిన వారికి పథకాలు, మెడల్స్,క్రీడా దుస్తులను అందసజేశారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ సంజప్ప, రంగస్వామి, రుక్మిణమ్మ, పూర్వపు ప్రధానోపాధ్యాయురాలు బ్రమరాంబ, ఉపాధ్యాయులు, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## అరికెర గురుకుల పాఠశాలలో జరుగుతున్న సంఘటనలపై విచారణ



**ఆలూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అరికెర డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలలో(హాస్టల్) జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ మరియు ఇతర అధికారుల ఆదేశాల మేరకు ఆలూరు తహసిల్దార్ సువర్ణమ్మ ఆధ్వర్యంలో మండల అభివృద్ధి అధికారి, ఆర్.ఐ. గురువారం విచారణ చేపట్టారు. వారు పాఠశాల(హాస్టల్) పరిసర ప్రాంతాలను పరిశీలించి విచారణ చేపట్టారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతు గురుకుల పాఠశాలలో విద్యార్థులు మద్యపానం, సిగరెట్లు అమ్మడం సేవించడంపై ధుమారం లేవడంతో ఉన్నతాధికారులు స్పంధించారు. ప్రధానంగా పాఠశాల ప్రిన్సిపాల్ అందుబాటులో లేక పోవడం, కింది స్థాయి సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ఈ సంఘటనలో గుర్తించి నట్లు వారు తెలిపారు. ఇంకా పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాల్సి ఉందని తహసిల్దార్ తెలిపారు. ఎవరైతే నిషేధిత వస్తువులను దాచి ఉంచి విక్రయిస్తున్నారో వారిపై నిఘాపెట్టి కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని దీనిపై పూర్తినివేదిక ఉన్నతాధికారులకు ఇవ్వడం జరుగుతుందని, సెక్యూరిటిని కూడా అప్రమత్తం చేశామని వారు తెలిపారు.

## 98 జీవో భాధితులకు మద్దతు



**నందికొట్కూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** గత 29 రోజులు తమకు న్యాయం చేయాలని కోరుతు 98 జీవో శ్రీశైలం నీటి ముంపు భాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 29 రోజులకు చేరుకుంది. పట్టణంలోని పొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షలు చేస్తున్న 98 భాధితులకు పి.వి.రావు మాల మహానాడు అధ్యక్షుడు డా.వెంకటేష్ ఆధ్వర్యంలో మద్దతు తెలిపారు. ఆయన మాట్లాడుతు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామరావు హాయాంలో 98 జీవో నిభంధనల మేరకు ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, అప్పటి నుండి ఇప్పటి వరకు ఇంకా మిగిలి పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వకుండా కాలయాపన చేయడంతో ఎంతో మంది చనిపోయారని, కనీసం ప్రస్తుతం అర్హత కలిగిన వారందరికి అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. మాల మహానాడు నాయకులు బండారి శ్రీనువాసులు, మాధ వరం రంగస్వామి, కేడెం ఏసురత్నం, చెరుకు నడిపెన్న, ఆరే.విజయ్‌కుమార్, ఆరే రాజు, జైపాల్ పాల్గొన్నారు.

## కౌలు రైతు ధృవీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోండి

**తుగ్గలి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పలు పథకాల ప్రయోజనాలు అందుకోవాలంటే కౌలు రైతులు తప్పని సరిగా ధృవీకరణ పత్రం పొందాలని మండల వ్యవశాయ శాఖ అధికారి సురేష్‌బాబు తెలిపారు. గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు కౌలు రైతులు సమీపంలోని రైతు సేవా కేంద్రంలో తమ దరఖాస్తులను వెంటనే సమర్పించాలని సూచించారు. కౌలు రైతులు సాగు చేస్తున్న భూమికి సంభంధించి సరైన ధృవీకరణ పత్రం లేక పోతే ప్రభుత్వం అంధిస్తున్న ఇన్‌పుట్ సబ్సిడీలు, పంట భీమా, ఇతర ఆర్థిక సహాయాలు పొందడంలో ఇబ్బందులు వస్తాయన్నారు. అందు వలన అర్హులైన ప్రతి కౌలు రైతు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో రైతులు తమ ఆధార్ కార్డు, భూమి యజమాని ఒప్పంద పత్రం, సాగు వివరాలు వంటి అవసరమైన పత్రాలను సమర్పించాల్సి ఉంటుందని, దీనికై రైతు సేవా కేంద్రంలో సిబ్బంది రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని ఆయన తెలిపారు.

## ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన రెవిన్యూ సిబ్బంది



**ఆలూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రెవిన్యూ అధికారులు అకస్మిక తనిఖీ చేశారు. గురువారం ఆసుపత్రి పనితీరుపై ఇటీవల అనేక ఆరోపణలు వస్తుండడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్షేత్రస్తాయిలో రెవిన్యూ అధికారులు తనిఖీ చేస్తు విచారణ చేపట్టారు. ఆసుపత్రి పరిసర ప్రాంతాలలో అపరిశుభ్రత, వైద్యులు సమయపాలన పాటించడం లేదని అంశాలపై వారు ఆరా తీశారు. కనీసం ఓపీ ఇచ్చేవారు కూడా నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఓపి కొరకు గంటల తరబడి నిలబడాల్సి వస్తుందని పలువురు అధికారుల దృష్టికి తెచ్చారు. గర్బిణీలు, బాలింతలు పరీఓల కొరకు వస్తే కనీస వసతులు లేవని, పలువురు తెలిపారు. తనిఖీ నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తామని వారు తెలిపారు.

## అంగన్వాడీ సెంటర్లకు వేసవి సెలవులు ఇవ్వాలి



**నందికొట్కూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎండల తీవ్రత అత్యధికంగా ఉన్నందున ప్రీ స్కూల్ పిల్లలు రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున మే నెల మొత్తం వేసవి సెలవులు ఇవ్వాలని పట్టణ సిఐటియు కార్యదర్శి టి.గోపాల కృష్ణ,అంగన్వాడీ యూనియన్‌నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్తానిక రెవిన్యూ కార్యాలయం వద్ద ధర్నా చేసి డిప్యూటి తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతు అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లకు, మినీ వర్కర్లకు 2019 నుండి వేతనాలు పెరగలేదని, నేడు నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, వారు కోరారు. మార్చి 10న రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలు తీసుకెళ్ళగా వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చారని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** గ్రంథాలయాలకు పూర్వవైభవాన్ని తీసుకొస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర పేర్కొన్నారు. గురువారం ఆదోనిలోని ఓవర్ బ్రిడ్జి పక్కన ఉన్న గ్రంథాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. గ్రంథాలయ అధికారిణి ఆశాజ్యోతి ఆధ్వర్యంలో చైర్మన్ పరిశీలించారు. పాఠకులకు అన్ని సౌకర్యాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 70 గ్రంథాలయాలను మరమ్మత్తుల కోసం తక్షణమే నిధులు మంజూరు చేయించి వీలైనంత త్వరలో మరమ్మతులు చేపడతామన్నారు. సెస్సుల రూపంలో వచ్చే పన్నులను వృథా చేయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా



**హొళగుంద, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రమైన హొళగుంద లో టీడీపీ సీనియర్ నాయకులు బుడుగజంగాల రామంజి కుటుంబీకుల వివాహ కార్యక్రమాలతో పాటు కురువ పంపా కుమారుల వివాహ వేడుకలు, ముద్దటమాగి, మాలి వివాహ వేడుక, ఆర్‌ఆర్‌జీ బసవన్నగౌడ్ మనవడి వివాహ వేడుకల్లో మండల సీనియర్ నాయకులు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్, మాజీ మండల కన్వీనర్ వీరన్నగౌడ్, మండల మైనార్టీ టీడీపీ సెల్ అధ్యక్షుడు ముల్లా మోయిన్, టీడీపీ సీనియర్ నాయకులు దిడ్డి మల్లయ్య, టీడీపీ యువ నాయకుడు పవన్, సింధువాలం మల్లికార్జున, వెంకటేష్, మల్లయ్యలు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం వధూవరుల తల్లిదండ్రులు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గోవింద్‌గౌడ్‌కు పూలమాలలు, శాలువాలు వేసి సన్మానించారు.

## ఘనంగా నారాయణ ప్రైమ్ స్కూల్ ఆవిర్భావ దినోత్సవం



**ఆస్పరి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** నారాయణ ప్రైమ్ స్కూల్ 4వ వార్షికోత్సవ వేడుకలు పాఠవాల కరస్పాండెంట్ నరేష్ ఆచారి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతు కష్టపడి చదివితే విజయం మన సొంతం అవుతుందన్నారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్య గానం, నాటక ప్రదర్శనలు, సైన్స్ ప్రాజెక్టు, రాచరిక ప్రతిభ ప్రదర్శనలు ప్రతి విద్యార్థి ప్రతిభను వెల్లడి చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాలీద్ డైరెక్టర్ దీప్తి, ఉపాధ్యాయులు ఈశ్వర్, నీకంఠ, సతీష్, లావణ్య, అంజినమ్మ, నరసింహులు, పద్మావతి, ఆశ్వని, పవిత్ర, నాజీరా, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నేడు పగిడ్యాలకు ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య రాక



**పగిడ్యాల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** పగిడ్యాల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం 10గంటలకు నిర్వహిస్తున్న ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి ఎంఎల్‌ఏ గిత్త జయసూర్య హాజరవుతున్నారనీ మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ గురువారం సాయంత్రం తెలిపారు. ఎంఎల్‌ఏ హాజరుతున్న ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమానికి మండల స్థాయి అధికారులందరు తప్పనిసరిగా హాజరుకావాలనీ మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ కోరారు.

## అదనపు పనుల నుంచి మినహాయింపు ఇవ్వాలి

**- సబ్‌కలెక్టర్‌కు విన్నవించిన అంగన్‌వాడీలు**



**ఆదోనిలీగల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** ప్రభుత్వం అదనపు పనుల నుంచి అంగన్‌వాడీలకు మినహాయింపు ఇవ్వాలని అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు పి.ఎస్.గోపాల్, తిప్పన్న, జె.రామాంజనేయులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సీఐటీయూ, అంగన్‌వాడీ వర్కర్స్ ఆధ్వర్యంలో సబ్‌కలెక్టర్ అజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ప్రభుత్వం అదనపు పనులను అప్పజెప్పరాదన్నారు. వేసవి సెలవులు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీలు లలిత,రేణుక,లక్ష్మీదేవి,సరళ, కరుణ పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణ తరగతులు



**గడివేముల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** జనాభా గణన 2027కు సంబంధించి గడివేములమండలంలో 77మంది ఎన్యూమరేటర్లు, 14 మంది సూపర్‌వైజర్‌లకు శిక్షణ తరగతులను రెండు బ్యాచ్ లుగా నిర్వహించారు. మొదటి బ్యాచ్‌కి మూడు రోజులుగా, రెండో బ్యాచ్‌కి మూడు రోజులు శిక్షణ నిర్వహించారు. ఎన్యూమరేటర్స్ నుంచి వారికి కేటాయించిన హౌస్ లిస్టింగ్ బ్లాక్ (ఇండ్ల గణన జాబితా)లో జనగణన వెళ్లడం జరుగుతుందని తహసీల్దార్, ఛార్జ్ సెన్సస్ ఆఫీసర్ వెంకటరమణ గురువారం తెలిపారు. మండలంలోని ప్రజలకు ఎన్యూమరేటర్‌లు మీ ఇంటి వద్దకు వచ్చినప్పుడు సమాచారం ఇచ్చి సహకరించాలని ప్రజలను కోరారు. అలాగే సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకోవడానికి ఈనెల 30వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. మండలంలోని ప్రతి కుటుంబం సెల్ఫ్ ఎన్యూమరేషన్ చేసుకుని వచ్చిన ఐడీ నంబర్‌ను మీ ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్‌కి ఇవ్వాలని కోరారు.

## భూ సమస్యల పరిష్కారానికే రీ సర్వే



**గడివేముల, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** మండలంలోని గని గ్రామంలో గురువారం 5వ విడత రీ సర్వేలో భాగంగా భూమిపూజ నిర్వహించి తహసీల్దార్ వెంకటరమణ సర్వే కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ మాట్లాడుతూ రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. సమస్యలు ఉన్న వారు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకొస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. డిప్యూటీ తహసీల్దార్ హరికృష్ణ, మండల సర్వేయర్ రఫీ, గ్రామ సర్వేయర్ అనిల్ కుమార్, వీఆర్వో హరిచంద్ర, గ్రామ నాయకులు మురళీమోహన్‌రెడ్డి, హర్షవర్ధన్, రైతులు పాల్గొన్నారు.

## స్వయంగా జనాబా లెక్కలో పేర్లు నమోదు చేసుకోవచ్చు

**కోవెలకుంట్ల ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం అదేశాల మేరకు ప్రజలు జనాబా లెక్కల్లో ఎవరికి సంబందించిన పేరు వారే స్వయంగా నమోదు చేసుకోవచ్చుయని కోవెలకుంట్ల మండల తహశీలుదారు పవన్‌కుమారరెడ్డి చెప్పారు.స్వీయ గణన్(సెల్ఫ్ ఎన్యూమరేషన్) చేసుకోనవచ్చును ఒక కుటుంబానికి ఒకే నెంబరు ఉండాలని చెప్పారు. మీ జిల్లా పట్టణం గ్రామాం పిన్‌కోడ్ నింపాలన్నారు. మొబైల్‌లో లోకేషన్ అన్ చేసి ఉంచవలెను మీ ఇల్లు ఉన్న చోటుకి రెడ్ మార్కును తీసుకుని ఉంచాలన్నారు. ఇప్పుడు ఇళ్ల జాబితా 33రకాల ప్రవ్నలకు సమాదానము ఇస్తుందన్నారు.

## అంగన్‌వాడీలకు వేసవి సెలవులు ఇవ్వాలని నిరసన



**కోడుమూరు,ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ సెంటర్లకు కూడా నెల పాటు సెలవు దినాలుగా ప్రకటించాలని కోరుతూ గురువారం స్థానిక సి.యు.టి.యు ఆధ్వర్యంలో తాహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సియూటియు అధ్యక్షులు వీరన్న మాట్లాడుతూ మే నెలల్లో ఎండల వేడిమి పెరుగుతుందని వీటిని పరిగణలోకి తీసుకొని అంగన్ వాడీలకు కూడా సెలవు దినాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పేద గర్భిణీ బాలింతలు చిన్న పిల్లలకు అంగన్‌వాడీలకు అనేక సమస్యలు అందిస్తున్నారు. మాతృ మరణాలు,శిశు మరణాలు తగ్గించడానికి కృషి చేస్తున్నారన్నారు. అంగన్‌వాడీలకు అదనపు పనులు అప్పగించడంతో ప్రీ స్కూలు దెబ్బతింటుందన్నారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక రెవెన్యూ అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు అరుణ, హైమావతి, రజియా, ఆదిలక్ష్మీ, భాగ్యమ్మ, గీత, హేమలత పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ఆర్థిక సాయం

**మంత్రాలయం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;**



జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికైన మంత్రాలయం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులైన నాగయ్య, వినయ్, నరసింహులకు మంత్రాలయంలో సేవాభావంతో ముందుకువచ్చిన స్థానిక కార్పొరేటర్ బొంబాయి శివ గురువారం ఆర్థిక సాయం అందించారు. ఎంపికైన విద్యార్థులకు తనవంతుగా ప్రయాణ ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొంబాయి శివ మాట్లాడుతూ జాతీయస్థాయిలో విజయం సాధించి గ్రామానికి, మండలానికి, రాష్ట్రానికి, అలాగే దేశానికి మంచిపేరు ప్రతిష్టతలు తీసుకురావాలని ఆయన విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఎంపికైన విద్యార్థులు చిరు సన్మానంగా ఆయనను శాలువాతో పూలమాలలు వేసి సత్కరించారు.

## హొళగుంద ఎస్ఐకు ఎస్పీ ప్రశంస



**హొళగుంద, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** నేర విచారణలో దొంగలించబడిన సొత్తు రికవరీ చేసి బాధితులకు న్యాయం చేసిన హొళగుంద ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాలను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల, పోలీసు కానిస్టేబుల్ సుధాకర్‌కు ప్రశంసా పత్రాలు అందించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర భంగా ఎస్ఐ దిలీప్‌కుమార్ గురజాల మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. జిల్లా ఎస్పీ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## మద్దికెరలో శతాధిక వృద్ధురాలు మృతి



**మద్దికెర, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలోని ఎస్సీ కాలనీలో 112సంవత్సరాలు వయస్సుగల వృద్ధురాలు నెట్టికంటమ్మ గురువారం అకస్మాత్తుగా మృతిచెందింది. కాలనీలో అత్యధిక కాలం జీవనం కొనసాగిం చిన మహిళగా గుర్తింపు పొందింది. కొడుకు అంజనయ్య తనతల్లికి అనేకరకాల సేవలు చేసి తల్లియొక్క రుణంతీర్చుకున్నాడని కాలనీవాసులు కొనియాడారు. విషయంతెలుసుకున్న వైసీపీ జిల్లాఎస్సీ సెల్‌అధ్యక్షుడు రేలంపాడు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బండారు సుహాసిని, పలువురు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## లక్ష్మీకాంతరెడ్డిని పరామర్శించిన పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త;** మంత్రాలయం మండల టీడీపీ సీనియర్ నాయకులు బూదూరు లక్ష్మీకాంత్‌రెడ్డి అనారోగ్యంతో కర్నూలులోని ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలకుర్తి తిక్కారెడ్డి గురువారం ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్‌తో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్‌కు సూచించారు. ఈయన వెంట బాపురం సుధీర్‌రెడ్డి, మాధవరం అమరనాథ్‌రెడ్డి ఉన్నారు.

## రీ సర్వేపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

**మంత్రాలయం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;** మండలంలోని రైతులు ప్రభుత్వం చేస్తున్న భూముల రీ సర్వేపై కనీస అవగాహన కలిగి ఉండాలని రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ సరస్వతి అన్నారు. గురువారం మండలంలోని మాధవరం గ్రామంలో రీ సర్వేపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర భంగా డీటీ మాట్లాడుతూ ప్రభుత్వం రైతుల భూములను రీ సర్వే చేయడం వల్ల రైతులకు, భూములకు భద్రత ఉంటుందన్నారు. రీ సర్వే పూర్తి అయితే రైతులకు అడంగల్, 1బీ, విస్తీర్ణ తదితర సమస్యలు ఉండవచ్చన్నారు. అనంతరం రైతుల ఆధ్వర్యంలో సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అశోక్, వీఆర్వో వన్నూరుస్వామి, గ్రామ సర్వేయర్‌లు కీర్తి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీకి తగ్గిన ఆదాయం



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ 23, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని సంతమార్కెట్ టోల్‌గేట్ వేలం పాటలు డిప్యూటీ ఎంపిడిఓ పద్మావతి ఆధ్వర్యంలో గురువారం వేలం పాటలు నిర్వహించారు. ఈ వేలం పాటల్లో 9 మంది పాటదారులు పాల్గొన్నారు. జూపాడుబంగ్లాకు చెందిన గద్ద సుంకన్న రూ 1,05,000 లకు పాటపాడి దక్కించుకున్నారు. గత యేడాది కంటే ఈ యేడాది గ్రామ పంచాయితీకి రూ.86 వేలు ఆదాయం తగ్గింది. కార్యదర్శులు ఫాతిమా, మణికంఠ, పాటదారులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే చర్యలు-ఎంపిడిఓ



**జూపాడుబంగ్లా,, ఏప్రిల్, 23 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయ ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ గోపిక ృష్ణ హెచ్చరించారు. మండలంలోని 80 బన్నూరు స్వర్ణ గ్రామవారు సచివాలయాన్ని గురువారం ఎంపిడిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన సచివాయలంలో నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించారు. ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు సమయానికి రావాలన్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ముఖ హాజరు తప్పకుండా వేసుకోవాలన్నారు. ప్రతి ఉద్యోగి ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లా న్నారు. ఎంఎస్‌జిఎం మోహమన్ నాయక్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సంఘాల సహాయకులకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణి



**ఆళ్లగడ్డ, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గురువారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో గ్రామ సంఘాల సహాయకులకు 5జీ స్మార్ట్ ఫోన్లు ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ చేతుల మీదుగా పంపిణి చేశారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ మాట్లాడుతూ పాలనలో సాంకేతికతను జోడించి పేదరిక నిర్మూలన దిశగా అడుగులు వేయడంలో భాగంగా విఓఏలకు ఆధునిక 5జీ స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం అందించిందన్నారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు వేగంగా చేరవేయడంలో ఈఫోన్లు కీలకపాత్ర పోషిస్తాయని ఆమె తెలిపారు. డీఆర్‌డిఏ పీడీ శ్రీదర్‌రెడ్డి, ఏరియా కోఆర్డినేటర్ విజయ గోపాల్, 6 మండలాల ఏపీఎంలు, సీసీలు, విఓఏలు, పాల్గొన్నారు.

## సర్వేలను సకాలంలో పూర్తిచేయాలి



**కొత్తపల్లి, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** సర్వేలను సకాలంలో పూర్తిచేయాలని డిడివో అన్వరాబేగం సచివాలయ సిబ్బందికి సూచించారు. ఆమె గురువారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల స్వర్ణ సచివాలయాన్ని ఎంపీడీవో మేరీతో కలిసి తనిఖీచేశారు. ఈతనిఖీల్లో పలు దస్త్రాలను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించారు. సంక్షేమ పథకాలు ప్రజలకు మంత చేరువయ్యేలా సిబ్బంది కృషిచేయాలన్నారు. బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయాలన్నారు. చదరంపెంటలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న విద్యుత్ పనులను పరిశీలించి సమస్యను పరిష్కరించారు. ఈకార్యక్రమంలో డిప్యూటి ఎంపీడీవో సుబ్బారావు, పంచాయితీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భగీరథ మహర్షి అందరికి ఆదర్శం

**- నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్ చిన్నరాముడు**



**కర్నూలు మున్సిపల్, ఏప్రిల్ 23, ప్రభాతవార్త:** భగీరథ మహర్షి మానవజాతికి ఆదర్శప్రాయుడని నగరపాలక సంస్థ మేనేజర్ ఎన్ చిన్నరాముడు అన్నారు. గురువరం భగీరథ మహర్షి జయంతి సందర్బంగా నగరపాలక కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ల అర్పించారు. ఈసందర్బంగా మేనేజర్ మాట్లాడుతూ సమాజానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కఠోర దీక్షతో గంగను భూవికి తెచ్చిన మహనీయుడని మేనేజర్ కొనియాడారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రామకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, సిబ్బంది సరళమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ, ప్రభుత్వ కార్యాలయాలను కాపాడండి

**మంత్రాలయం, ఏప్రిల్ 23, ప్రభాతవార్త;**



అంగన్‌వాడీ, ప్రభుత్వ కార్యాలయాలను కాపాడాలని జనసేన పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి.లక్ష్మన్న డిమాండ్ చేశారు. మంత్రాలయం గ్రామంలో జనసేన పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి.లక్ష్మన్న ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ముందుగా తహసీల్దార్ కార్యాలయం నుంచి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా రాఘవేంద్రస్వామి సింహ ద్వారం వరకు, అక్కడి నుంచి రాఘవేంద్ర సర్కిల్‌లో ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి.లక్ష్మన్న మాట్లాడుతూ మంత్రాలయం, పరిసర ప్రాంతాల్లో శ్రీ రాఘవేంద్రస్వామి మఠం భూములే ఉన్నాయని, ఇక్కడ ప్రభుత్వ కార్యాలయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పక్కా భవనాల్లో రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిందన్నారు. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం యాజమాన్యం అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ కార్యాలయాలకు తాళాలు వేస్తామని బెదిరించడం ఏమిటని ప్రశ్నించారు. శ్రీ రాఘవేంద్రస్వామి మఠం యాజమాన్యం ప్రజలకు మంచి చేయాలే కానీ ఇలా ఉన్న వాటిని ఖాళీ చేసి పొమ్మని చెప్పడం సబబు కాదన్నారు. సంస్కృత పాఠశాల ఎదురుగా పశువుల ఆసుపత్రి ఉడేదని, ఇక్కడ దానిని కూడా పీకేశారన్నారు. ఎంఈఓ కార్యాలయాన్ని కూడా శ్రీ రాఘవేంద్రస్వామి మఠం యాజమాన్యం వారు ఖాళీ చేయండి లేదా కార్యాలయానికి తాళాలు ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. మంత్రాలయం గ్రామ ప్రజల యొక్క బాగోగులు చూసి ప్రజల కోసం పాఠశాల విద్యార్థుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే అంగన్‌వాడీ కేంద్రాన్ని అభివృద్ధి చేయాల్సిన బాధ్యత శ్రీ రాఘవేంద్రస్వామి మఠం యాజమాన్యంపై ఉందన్నారు. మంత్రాలయంలో లా అండ్ ఆర్డర్ గానీ, అభివృద్ధి కార్యక్రమాలు గానీ పరిరక్షించాల్సిన బాధ్యత రాఘవేంద్రస్వామి మంత యాజమాన్యానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పెద్దకడబూరు మండల అధ్యక్షులు జి.బజారప్ప, కోసిగి, జనసేన పార్టీ మండల అధ్యక్షులు సి.వీరారెడ్డి, మంత్రాలయం జనసేన పార్టీ మండల అధ్యక్షులు బి.వి.రవిచంద్ర, చంద్ర, నాగరాజ్, భీమన్న, రంగస్వామి, రమేష్, రామంజి, మహేష్, జగదీష్, నరసన్న, నారాయణ, రాగు, గిడ్డయ్య, ఏసోబు, ఈరన్న, హనుమన్న, లింగప్ప, పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

04 page 24_04 page 24.qxd 23-04-2026 PM 10:57 Page 1



# వర్షం కోసం కాదండోయ్.. పెట్రోలు కోసం..!

**: నంద్యాలలో పెట్రోలు బంకులకు తాళ్ళు**
**: పెట్రోలు కొరత అంటూ.. క్యూకట్టిన వాహణదారులు**

**నంద్యాల ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి :** సహజంగా వర్షము కోసం రైతులు ఎదురు చూపులు చూస్తారు. అలాగే పుడమితల్లి, మొదలుకొని పశుపక్షాదులు కూడా వర్షము రాక కోసం ఎదరు చేస్తాయి. కాని నేడు అమెరికా, ఇరాన్ యుద్ధం వల్ల వాహణదారు,మొదలు రైతులు కూడా పెట్రోలు కోసం ఎదరుచూడాల్సిన పని ఏర్పడింది,. నేడు వ్యవసాయ దారులు కూడాకాడెద్దులను పక్కన పెట్టి,యంత్రాలతో వ్యవసాయం చేస్తున్నారు. అలాగే బైకు లేనిది నేటి రైతులు నడుచుకుంటు పొలాలకు కూడా వెళ్ల లేని దుస్థితి దాపురించింది. అయితే గత కొన్ని రోజులుగా అమెరికా, ఇరాన్ యుద్ధం వల్ల ముడిసరులు డీజల్,



పెట్రోలు కొరత ఏర్పడింది.దీనితో నంద్యాల జిల్లా వ్యాప్తంగా పెట్రోలు బంకుల యజమానుల వాటిని తాళ్లతో కట్టి వేస్తున్నారు. రెండు మూడు రోజులకు ఒక సారి వచ్చే అయిల్ ట్యాంకు ఒక్క గంట వ్యవదిలో అయిపోతుంది. దీనితో పెట్రోలు కోసం రైతులు వాహనదారులు మొత్తం క్యూకట్టుతున్నారు. అదే వర్షము కోసం యాగాఉల,పూజలు వ్రతాలు, నోములు చేస్తు ఎలా ఎదురు చూస్తారో అలాగునే నేడు పెట్రోలు కోసం ఎదురు చూడాల్సిన దుస్థితి దాపురించింది, కాని పెట్రోలు కొరత లేదని నంద్యాలజిల్లా వ్యాప్తంగా పుస్కలంగా ఉందని జిల్లా అదికారులు అంటున్నారు. కాని తనికీలు చేసే అదికారులు కర్నూలుకే పరిమితము కావడముతో ఇక్కడి పెట్రోలు బంకుల యజమానులు అడిందేఅట పాడిందే పాటగా మారింది. అయితే గురువారము పెట్రోలు కొరత లేదిన కలెక్టరు ప్రకటన జారీ చేయడముతో తనికీ చేయు అదికారులు ఉన్నటుండి నంద్యాల్లో ఊడిపడ్డారు.

# మున్సిపల్ హైస్కూలు ఆట స్థలం.. కబ్జాకోరుల గుప్పెట్లో

**: విద్యార్థులు దర్నా నిద్ర మత్తును వీడిన మున్సుపల్ సిబ్బంది**

**నంద్యాల ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల్లో రాజకీయ పలుకుబడి, దౌర్జన్యము చేసే సత్తా ఉంటే చాలు అనతికాంలోనే కోట్లు గడించవచ్చు అలాగే అంగబలము కండ బలు ఉంటేఈజీగా స్థలాలు కొట్టేయ వచ్చు అవి ఎన్న వారికి నంద్యాల చుట్టుపక్కల ఉన్న రిజిష్టరు కార్యాలయాలు అండగా నిలుస్తుయి విచిత్రమేమంటు ఏకంగా నంద్యాల నడిబొడ్డు ఉన్నమున్సుపల్ హైస్కూలు అట స్థలం పై కన్ను పడిన ఓ కబ్జాదారుడు రాత్రికి రాత్రే అట స్థలము కాంపౌండు ఏర్పాటు చేసిన కూడా అదికారులు మన్నుతిన్న పాములాగ మిన్నకున్నారు. నంద్యాల మున్సుపల్



హైస్కూల్లో పిల్లల క్రీగడామైదానము ఖాళీ ఒక కబ్జాదారుడిక కనిపించింది.దీనితో అతి కన్ను అ క్రీడా మైదానముపై పడింది. దీనితో అలశ్యము చేయకుండా దానిన,ఎలాగైన తన సొంతము చేసుకోవాలని రాత్రికి రాత్రే కాంపౌండు కట్టించారు. ఈవిషయం వారము రోజులుగ అందరి నోళ్లలో నానుతున్నారు. మున్సుపల్ అదికారులు మన్నుతిన్న పాములాగా మనకెందుకులే మనకు ముట్టవలసినది మనకు ఎలాగో అందుతుందనే నిద్ర మత్తులో మునిగారు. ఈ విద్యాసంవత్సరములో చివరి రోజు కావడముతో తాము సెలవుల్లో ఇళ్లకు వెళ్లితే తిరగివచ్చే సరికి అట స్థలము కాస్తా పై బంగ్లాగా మారుతుందిన తెలిసి గురువారము ఉదయము ర్యాలీ చేస్తు వెళ్లి అటస్థలముకు ఏర్పాటు చేసిన కంచే వద్ద దర్నా చేశారు. అంకేముంది విద్యార్థిని లోకము కదలిందే తరువాయి వారము రోజులగ నిద్రమత్తులో ఉన్న మున్సుపల్ అదికారులు హుటా హుటిన అక్కడకు చేరుకుని కబ్జాదారుడు ఏర్పరుచుకున్న కాంపౌండు కూల్చివేశారు అదే విద్యార్తులు కదలక పోయిఉంటే జూన్ 13నాటికి పెద్ద బంగ్లా అట స్థలములో కనిపించేది.

## చెడు అలవాట్లకు దూరంగా ఉండి

**: క్రీడల్లో రాణించాలి: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి**



**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి క్రీడాకారులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో సాధన చేస్తేనే ఉన్నత స్థాయిలో రాణించగలరని సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఆమె అభినందించారు. విజయవాడలో జరిగిన శాప్ వాటర్ స్పోర్ట్స్ లీగ్‌లో డ్రాగన్ బోట్ అండర్15 విభాగంలో రెండో స్థానం సాధించిన క్రీడాకారులతో మాట్లాడుతూ గెలుపోటములు సహజమని తెలిపారు. ఓటమితో నిరుత్సాహపడకుండా, గెలుపుతో గర్వపడకుండా నిరంతరం కృషి చేయాలని సూచించారు. మొబైల్ వినియోగం, మత్తు పదార్థాల వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని హెచ్చరించిన కలెక్టర్, శారీరకంతో పాటు మానసిక దృఢత్వం కూడా అవసరమన్నారు. క్రీడలతో పాటు విద్యలోనూ రాణించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## భగీరథ సేవలు చిరస్మరణీయం



**ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని ఉప్పర కళ్యాణ మండపంలో నిర్వహించిన భగీరథ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ బి.వి. జయనాగేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఉప్పర సగర కుల పెద్దలతో కలిసి భగీరథ మహర్షి విగ్రహానికి పాలాభిషేకం చేసి, పూలమాలలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. పట్టణ కమిటీ అధ్యక్షులు, సభ్యులు మరియు స్థానిక నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగానదిని భూమిపైకి తీసుకువచ్చిన మహానుభావుడు భగీరథ మహర్షి సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన త్యాగం, సంకల్పం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి మంచి పాలన అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్,ఉప్పర సగర సంఘం నాయకులు, కమిటీ సభ్యులు,స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## అత్యంత భక్తి శ్రద్దలతో ధ్వజస్థంభ ప్రతిష్ట మహోత్సవం

**మిడుతూరు,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని తలముడిపి గ్రామంలో శ్రీ ఉమాసహిత జటేశ్వర స్వామి ధ్వజ స్థంభ ప్రతిష్ట మహోత్సవం అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమానికి నియోజకవర్గం శాసనసభ్యులు గిత్తా జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు, హోమం, జటేశ్వరస్వామి వారికి అభిషేకం చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యేకు ఆలయ అర్యకులు, నాయకులు పూర్ణకుంబ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్లు మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, కాతా రమేష్‌రెడ్డి, స్తానిక నాయకులు వంగాల శివరామిరెడ్డి, రమణారెడ్డి, రవికాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**నాభిశిలా ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే**

మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామంలో జరిగిన నాభీశిలా(బొడ్రాయి) ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కలను లబ్దిదారులైన షేక్ కైరూన్‌బీ రూ.21, 541లు చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మనోహార్‌రెడ్డి, మండల నాయకులు, పాల్గొన్నారు.

## దోపిడి కేసులు ఇద్దరు అరెస్టు సొమ్మురికవరీ

**కోవెలకుంట్ల ,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణ శివారులోవాకింగ్ కు వెల్లి వస్తున్న మహిళ మెడలో ఉన్న నల్లపూలదండన,చైను దోపిడీచేసిన కేసులు ఇద్దరు నిందితును అరెస్టు చేసినట్లు సిఐ హనుమంతునాయక్ చెప్పారు. అయన తెలిపిన వివరాల మేరకు కోవెలకుంట్ల పట్టణంలోని గుంజలపాడు రస్తావైపు వాకింగ్ కు వెల్లి వస్తున్న రంగు లక్ష్మి కుమారి అనే మహిళగత ఏడాది అగస్టు 24వ తేదిన వాకింగ్‌కు వెళ్లి వస్తుండగా అమె మెడలో ఉన్న నల్లపూసల దండ,చైన్ లాగుకొని వెల్లిరని చెప్పారు. ఈ కేసులో నిందిదులైన షేక్ తరబ్బివుశేన్ షేక్ దిల్‌వార్ లను ఈ దినము కోవెలకుంట్ల యస్ఐ మల్లికార్జునరెడ్డి అరెస్టు చేసి కోర్టు హాజరు పరచారని సిఐ చెప్పారు.



# వైయస్ జగన్ ను కలిసిన ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి ..

**: జగన్ దృష్టికి ఆలూరు నియోజకవర్గ సమస్యలు తీసుకెళ్లిన ఎమ్మెల్యే**

**చిప్పగిరి,ఏప్రిల్ 23,ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి మర్యాదపూర్వకంగా కలిసినట్లు విలేకరులకు తెలిపారు.గురువారం ఆయన మాట్లాడుతూ పులి వెందుల పట్టణం నందు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటన సందర్భంగా కలిసి ఆలూరు నియోజకవర్గంలో ఉన్న పలు సమస్యలు గురించి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎమ్మెల్యే విరుపాక్షి చెప్పారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్



రెడ్డి,మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా,మైదుకూరు ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి,పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి, ఎర్రగుంటపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్,ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి,మాజీ మేయర్ పాక సురేష్,వీర ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 700 ఎకరాల చెరువు నంద్యాలకు స్థిర ఆస్థి

**: పెద్ద చెరువు అబివృద్ధి కార్యాచరణ ప్రణాళిక**
**: త్వరలో ప్రజలకు 2.5కిలో వాకింగ్**

**నంద్యాల ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని పెద్ద చెరువును సమగ్రంగా అబివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంబించినట్లు కలెక్టరు రాజకుమారి తెలిపారు.గురువారము వాటర్ రిసోర్సెస్ శాఖ అదికారులతో కలిసి చెరువు పరిసరాలను అమె పరిశీలించారు. ఈసందర్భముగా చెరువు అబివృద్ధికి సంబందించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. చెరువు చుట్టూ సుమారు 2.5 కిలోమీటర్ల మేర వాకింగ్ ట్రాక్‌ను త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకునిరావాలని అదికారులకు అదేశాలు జారీ చేశారు. ప్రజల అరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈట్రాక్‌ను సౌకర్యవంతముగా అబివృద్ధి చేయాలని సూచించారు. చెరువు పరిసరాలల్లో గ్రీనరీని పెంపొందిస్తూ షెడ్ పగోడాలు ఏర్పాటు చేసి అందమైన వాతావరణాన్నిఇ సృష్టించేందుకు బ్యూటిఫికేషన్‌పనులు చేపట్టాలని కలెక్టరు తెలిపారు.ప్రజలకు విశ్రాంతి వినోదము కలిగించే విదముగా ప్రణాళికు రూపొందించాలని అదేశించరు. చెరువు కట్టను అక్రమణల నుంచి రక్షించేందుకు బౌండరీ ఫిక్సింగ్, ఫెన్సింగ్ ట్రేంచేస్ ఏర్పాటు చేయాలని సూచించారు.చెరువు భద్రతకు ప్రాదాన్యత ఇస్తూ కట్టను శాశ్వతంగా సంరక్షించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వర్షాకాలానికి ముందే సివిల్ పనులను పూర్తి చేసి వర్షాలు ప్రారంభమైన వెంటనే విస్రృతంగా మొక్కలునాటిఇ గ్రీనరిని పెంపొందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు



తెలిపారు. పాలేరు వాగు, చామకాలువలతో అనుసందానమైసుమారు 7000ఎకరాల విస్తీర్ణములో ఉన్నపెద్ద చెరువును సమగ్రంగా అబివృద్ధిచేస్తే నంద్యాలపట్టణానికి ఒక విలువైన అస్తిగా మారుతుందని కలెక్టరు అబిప్రాయపడ్డారు ఈకార్యక్రమంలో ఇరిగేషన్ యస్ఈ శివశంఖరరెడ్డి కెసి కెనాల్ డీఈ రవికుమారు తదితరులు ఉన్నారు.

# ఆట స్థలం కబ్జాపై.. మంత్రి సీరియస్

**నంద్యాల ,ఏప్రిల్ 23,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాల పట్టణంలోని టెక్కె మున్సుపల్ హైస్కూలు క్రీడా మైదానము అక్రమణపై రాష్ట్ర న్యాయ ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ సీరియస్ అయ్యారు. గురువారము పాటశాల క్రీడా మైదానము కబ్జావిషయం ప్రసార మాద్యమాల్లో హల్ చెల్ కాగా మంత్రి దృష్టికి వెళ్లడము జరిగింది. దీనితో మంత్రి సీరియస్ అయి తక్షణమే అక్రమించి గోడను కూల్చివేయాలని అదేవాలు జారీ చేశారు. విద్యాస్థంస్థల అస్తులను విద్యార్థుల అట స్థలాలను కబ్జా చేసే వారిపై ఉక్కుపాదము మోపాలని హెచ్చరికలు జారీ చేశారు పాటశాల మైదానములో నిబందనలకు విరుద్దంగా అక్రమంగా నిర్మించిన



కాంపౌండుగోడను వెంటనే తొలగించాలని మున్సుపల్ అదికారులకు మంత్రిఫరూక్ అదేశాలు జారీ చేశారు.ప్రభుత్వస్థలాన్ని ముఖ్యంగా విద్యార్తులకు ఉపయోపడేక్రీడా స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించిన వ్యక్తులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. నంద్యాల నియోజక వర్గంలో ప్రభుత్వభూముల అక్రమణలను ఏ మాత్రము సహించబోమని కబ్జాదారులు ఎంతటి వారైనా వదిలిపట్టేప్రసక్తి లేదని మంత్రి హెచ్చరించారు. విద్యార్థుల భవిషత్తు కు సంబందించినవని వాటిని వ్యక్తిగత ప్రయోజనాల కోసం అక్రమించుకోవడము క్షమించరాని నేరమన్నారు. అక్రమణలకు పాల్పడే వారిపై చట్టంపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అదికారులను అదేశించారు. భవిషత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతము కాకుండా కఠినంగ వ్యవహరించాలని తెలిపారు.విద్యార్తుల అట స్థలాన్ని కాపాడటముతో అదికారలు అలసత్వము వమించరాదని తక్షణము క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టి నివేదిక ఇవ్వాలని అదేశించారు.

# గాజులదిన్నె ప్రాజెక్టు గేట్లు మర్మత్తును చేపట్టండి

**– ఇరిగేషన్ అధికారులకు ఎంపీ ఆదేశం**

**గోనెగండ్ల,ఏప్రిల్,23,ప్రభాతవార్త :** గాలజుదిన్నె ప్రాజెక్టు 2,3గేట్ల మర్మత్తు పనులను వెంటనే చేపట్టాలని కర్నూలు ఎంపీ బస్తీపాటి నాగరాజు ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రరెడ్డికి ఆదేశించారు.జిల్లా ఇరిగేషన్ అధికారులతో గురువారం తన కార్యాలయం నందు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఇందుకు జిల్లా ఇరిగేషన్ అధికారులు ఎస్ఈ బాలచంద్రారెడ్డి,ఈఈ శైలేష్‌నాథ్,డీఈ సుబ్బ రాయుడు, జీడీపీ ఏఈ మహ్మద్ ఆలీ హాజరయ్యారు. ఎంపీకి ప్రాజెక్టు కు సంబందించిన ప్లాన్(బ్లూ ప్రింట్‌ను) ను చూపించి పూర్తి వివరాలు వివరించేందుకు అధికారులు ప్రయత్నించారు.ఎంపీ బస్తీపాటి నాగరాజు మాట్లాడుతూ గాజులదిన్నె ప్రాజెక్టు గేట్లు ఎన్ని ఉన్నాయి.అందులో రెండు గేట్లను మాత్రమే ఎందుకు మర్మత్తు చేయకుండా పెండింగ్‌లో ఉంచారు.వాటిని వెంటనే మర్మత్తు చేయించాలని అధికారులకు సూచించారు.ఈ వేసవి కాలంలో పనులు చేయిస్తే వర్షాకాలం ప్రాజెక్టుకు వరదనీరు ఉదృతి పెరిగినప్పటికి ఇబ్బంది ఉండదని ఎంపీ అధికారులకు తెలిపారు.ప్రాజెక్టుకు ఎక్కడి నుంచి వరద నీరు వచ్చి చేరుతుంది.హంద్రీనీవా నుంచి జీడీపీ ప్రాజెక్టుకు ఎన్ని టీఎంసీల నీరు చేరుతుంది.ఇంకా ఏమైనా ఆవకాశాలు ఉంటే నీటి వాటాను పెంచుకోవాచ్చా అని అధికారులను ఎంపీ అడిగి తెలుసుకున్నారు.అలాగే ప్రాజెక్టు కింద కుడి ఎడమ కాలువల కింద ఎన్ని వేల ఎకరాలు ఆయకట్టు ఉంది.ఈ ఆయకట్టు ఎన్ని మండలాలలో సాగుతుంది.ప్రస్తుతం ఎన్ని వేల



ఎకరాలలో పంటలు సాగు అవుతున్నాయని అడిగారు.ప్రాజెక్టు గేట్లను మర్మత్తు చేసేందుకు కాంట్రాక్టర్ మాట్లాడి పనులు చేయిస్తామని ఇరిగేషన్ అధికారులు ఎంపీకి తెలిపారు.ప్రాజెక్టుకు మద్దికేర,తుగ్గలి,పత్తికొండ,తదితర ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు వచ్చి చేరుతుంది.ప్రాజెక్టు కుడి ఎడమ కాలువల కింద 24500 ఎకరాల ఆయకట్టు ఉంది.అయితే ప్రతి ఏడాది 13000 ఎకరాలు వరకు సాగు అవుతుందని వివరించారు.ప్రస్తుతం హంద్రీనీవా నుంచి దాదాపు 3 టీఎంసీల నీరు వస్తుందన్నారు. ప్రాజెక్టు కింద బండగట్టు,డోన్,కిష్ణగిరి,తదితర తాగునీటి ప్రాజెక్టులు ఉన్నాయని వాటికి రోజు నీటి విడుదల జరుగుతుందన్నారు.ప్రస్తుతం ప్రాజెక్టులో 1.7టీఎంసీల నీరు ఉందని ఎంపీకి వివరించారు. అలాగే వేదవతి ప్రాజెక్టు పురోగతిపై కూడా ఎంపీ ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పోరేషన్ డైరెక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# భగీరథ మహర్షి జయంతోత్సవం ఘనంగా నిర్వహణ

**: జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసి ఆది కృష్ణమ్మ**

**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** భగీరథ మహర్షి రాష్ట్ర స్థాయి జయంతోత్సవం ఈ రోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సునాయన ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖతో పాటు వెనుకబడిన తరగతుల సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ




అధ్యక్షులు శ్రీమతి ఆది గుడిసె కృష్ణమ్మ, పత్తికొండ నియోజకవర్గం ఎమ్మెల్యే కె.ఇ. శ్యాం కుమార్, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితా రెడ్డి హాజరయ్యారు. అదనంగా కె.డి.సి.ఎం.ఎస్. చైర్మన్ వై. నాగేశ్వర రావు యాదవ్ , రాష్ట్ర బొందిలి కార్పోరేషన్ చైర్మన్ విక్రం సింఘ్, రాష్ట్ర ఉప్పర కార్పోరేషన్ డైరెక్టర్ ఎల్.వి. ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నేతలు భగీరథ మహర్షి సేవలను స్మరించుకుంటూ, సమాజ అభివృద్ధికి ఆయన చూపిన మార్గం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది.

## పెట్టుబడులకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్

**: మంత్రి టీజీ భరత్ గుప్తా**



**కర్నూలు హాస్పిటల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** జర్మనీ పర్యటనలో మంత్రి టీజీ భరత్ గుప్తా పారిశ్రామిక వేత్తలతో సమావేశమై, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల అవకాశాలను వివరించారు. హానోవర్ మెస్సేలో ఏఐ, రోబోటిక్స్, ఆటోమేషన్ రంగాల అభివృద్ధిని పరిశీలించారు. ఇండస్ట్రీ 4.0 పాలసీ ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులను ప్రోత్సహిస్తున్నామని, అమరావతి నిర్మాణం మరియు విశాఖలో గూగుల్ డేటా సెంటర్ వంటి ప్రాజెక్టులు పెట్టుబడిదారులను ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ఆహార ప్రాసెసింగ్, ఫార్మా రంగాల్లో అధునాతన టెక్నాలజీ, ప్యాకేజింగ్ అవకాశాలపై చర్చలు జరిగాయని, ఆంధ్రప్రదేశ్‌ను దక్షిణ భారత పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని మంత్రి చెప్పారు.

## అనధికార విత్తనాల విక్రయం..

**: 957 ప్యాకెట్లు సీజ్**



**ఎమ్మిగనూరు టౌన్,ఏప్రిల్ 23,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని గంజహళ్లి రోడ్డులో ఉన్న లక్ష్మీ వెంకటేశ్వర ఏజెన్సీస్ విత్తన దుకాణంలో అనధికారికంగా విత్తనాల విక్రయం జరుగుతుండగా గురువారం అధికారులు దాడి చేసి 957 ప్యాకెట్లను సీజ్ చేశారు. వీటి విలువ రూ. 8,62,257గా అంచనా వేశారు. ఆకస్మిక తనిఖీలలో భాగంగా సహాయ వ్యవసాయ సంచాలకులు మహమ్మద్ ఖాద్రి, మండల వ్యవసాయ అధికారి ఎం.శివశంకర్ దుకాణాన్ని తనిఖీ చేశారు. ఎటువంటి సోర్స్ లేకుండా విత్తనాలు నిల్వ ఉంచి రైతులకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. వెంటనే మొత్తం స్టాక్‌ను స్వాధీనం చేసుకొని 6ఏ కేసు నమోదు చేశారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ విత్తనాల వ్యాపారం చేసే డీలర్లు తప్పనిసరిగా ఫారంసి సర్టిఫికేట్ కలిగి ఉండాలని, రైతులకు విక్రయించే అన్ని విత్తనాలు లైసెన్సులో నమోదై ఉండాలని తెలిపారు. అలాగే గోదాములు కూడా లైసెన్సులో చేర్చుకోవాలని సూచించారు. నిబంధనలు పాటించకుండా విక్రయిస్తే చీటింగ్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## పట్టు వస్త్రాలను సమర్పించిన కోట్ల రాఘవేందర్ రెడ్డి



**డోన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** డోన్ మండల పరిధిలోని దేవర బండ గ్రామంలో శ్రీరాముల దేవాలయం విగ్రహ ప్రతిష్ట లో గురువారం డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తనయుడు కోట్ల రాఘవేందర్ రెడ్డి రాముల దేవాలయం కు పట్ట వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు నూతన విగ్రహం నూతన ధ్వజస్తంభం ఏర్పాటు చేస్తున్నడంతో గ్రామంలో ఆడపడుచులు సందడిగా చేశారు విగ్రహ ప్రతిష్ట ఉన్నదని గ్రామ టిడిపి నాయకులు వెంకటనారాయణ గౌడ్ భాస్కర్ రెడ్డిలో తెలపడంతో యువ నేత కోట్ల రాఘవేందర్ రెడ్డి గ్రామానికి చేరుకోగానే టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ఘన స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సలీంద్ర శ్రీనివాస యాదవ్ తుపాకుల లక్ష్మీనారాయణ రెడ్డి రాము గౌడు మధు గౌడ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కారు ఢీకొని ఒకరు మృతి ఇద్దరికి గాయాలు



**డోన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** డోన్ పట్టణ సమీపంలోని జాతీయ రహదారి మ్యాక్స్ ఫోర్ దగ్గర బుధవారం రాత్రి కార్ ఢీకొని ఒకరు మృతి చెందగా ఇద్దరికీ గాయాలైనట్లు పట్టణ పోలీసులు తెలిపారు వివరాలకు వెళితే పట్టణంలోని అయ్యప్ప స్వామి గుడి సమీపంలో నివసిస్తున్న భరణి 24 సంవత్సరాలు అనే యువకుడు మృతిచెందగా మన ఇద్దరికి తీవ్ర గాయాలు అయినట్లు పోలీసులు తెలిపారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు

## ఇంట్లో ఉరి వేసుకుని వ్యక్తి మృతి



**డోన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** డోన్ పట్టణంలోని కృష్ణానగర్ లో దిరాజ్ అనే వ్యక్తి ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు వివరాలకు వెళితే పట్టణంలోని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ సుధా విద్యా సంస్థల అధినేత సుధాకర్ గుప్తా మేనల్లుడు దిరాజ్ ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో విండో కి ఉరితాడు బిగించుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం ధీరజ్ కి మానసిక సమస్య వల్ల జీవితంపై విరక్తి చెంది మృత్యువాత పడినట్లు తెలిసింది కేస్ నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు